
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 24, జూలై 2023 | 16 పేజీలు




## తగ్గుతున్న నాగార్జున సాగర్ జలాశయ నీటి మట్టం

నాగార్జునసాగర్, జులై 23 ప్రభాతవార్త:


నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకూ తగ్గుతుంది. ఆదివారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 143. 3273 టిఎంసిలకు సమానంగా ఉన్న ది. కుడి కాలువకు 5088 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 6838 క్యూసెక్కులుగా ఉన్నది.

2లో...

# నల్లగొండ బరిలో.. వారసులు!

**నల్లగొండటౌన్, ప్రభాతవార్త** వచ్చే ఎన్నికల నాటికి ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయ రూపురేఖలు మారనున్నాయా..? పాత తరం పక్కకు పోయి యువ రక్తానికి చోటు దక్కనుందా..? అన్ని పార్టీల నుంచి యువ వారసత్వానికి టికెట్లు దక్కనున్నాయా.? అనే ప్రశ్నలకు రాజకీయ విశ్లేషకులు అవుననే సమాధానం వినిపిస్తున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులు కూడా ఈ అనుమానాలకే బలం చేకూరుస్తున్నాయి.

- పాత తరం పక్కకు యువతరం ముందుకు..!!
- వారసత్వానికి టికెట్లు దక్కుతాయా



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాలు ప్రముఖులకు కంచుకోట ఒకప్పుడు. ఒక్కో ముఖ్యనేత ఐదు, ఆరు సార్లు వారి నియోజకవర్గాలను గెలుపు గుర్రాలుగా మార్చుకున్నారు. కొన్నిసార్లు ఓడినా నియోజకవర్గాన్ని వదిలి కార్యకర్తలకు దూరమవలేదు. గెలుపోటములతో సంబంధం లేకుండా పార్టీ శ్రేణులను అంటిపెట్టుకునే ఉన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల్లో తమ వారసత్వానికి బాధ్యతలు అప్పగించి తాము విశ్రాంతి తీసుకోవాలని పలువురు సీనియర్లు భావిస్తున్నారు. జానారెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఉమా మాధవరెడ్డి తదితర నేతలు వచ్చే ఎన్నికల నాటికి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నారు. వయసు రీత్యా విశ్రాంతి తీసుకోవాలని భావిస్తున్నారు. తమ వారసత్వాన్ని ప్రోత్సహించాలని యోచిస్తున్నారు. దానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు.

2లో...



2లో...

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాలుగు నెలల్లో..

# నోటిఫికేషన్ ఇస్తాం

## ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త :** కేసిఆర్ ప్రభుత్వం కేవలం నాలుగు నెలలు మాత్రమే ఉంటుందని, ఈ నాలుగు నెలల్లో డీఎస్సీ నోటిఫికేషన్ వేయకపోతే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తామని భువనగిరి పార్లమెంట్ సభ్యులు డీపీసీసీ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. టీఆర్టీ అభ్యర్థులు హైద్రాబాద్‌లోని ఎంపీ కోమటిరెడ్డి నివాసానికి వెళ్ళి ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ .. టీఆర్టీ అభ్యర్థుల పోరాటం చేస్తానని ఈ విషయంపై ముఖ్యమంత్రికి లేఖ సైతం రాశానని తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరసన కార్యక్రమాలు చేపట్టి అప్పటికి ప్రభుత్వం తీయరాకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిద్దామని టిఆర్టీ అభ్యర్థులకు ఎంపీ తెలిపారు. స్కూల్‌ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని చూసి కేసిఆర్

## పెరిగిన ధరలకనుగుణంగా..

# డైట్ చార్జీల పెంపు


- విద్యార్థులకు అందనున్న మరింత మంచి భోజనం
- ఈ నెల నుండే పెంచిన 26 శాతం డైట్ చార్జీల అమలు
- ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం




**నడిగూడెం, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ప్రతి ఏటా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను కొత్తగా మంజూరు చేస్తూ పేద విద్యార్థుల అభ్యున్నతి,

2లో..

# అక్రమ వెంచర్లపై కూపీ లాగుతున్న.. అధికారులు



**గుండాల ప్రభాతవార్త:** చట్టాల్లోని లొసుగులు, అధికారుల అండదండలతో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అటు నిబంధనలను తుంగలోతొక్కుతూ ఇటు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఈ తతంగం ప్రధానంగా గుండాల మండలంలో గత కొన్ని నెలలుగా యదేచ్ఛగా సాగుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ధరణి చట్టంలోని కొన్ని లొసుగులను ఆసరాగా చేసుకొని, అధికారుల అండతో రియల్ ఎస్టేట్ యజమానులు

2లో...

- వెంచర్ల వారీగా కాకుండా ప్లాట్ల వారీగా నాలా కన్వర్షన్
- చట్టాల్లో లొసుగులు, అధికారుల అండతో రియల్టర్ల ఇష్టారాజ్యం
- డిటిసిపి రెరా అనుమతులు లేకుండానే రిజిస్ట్రేషన్లు

# నల్లగొండ బరిలో వారసులు..!

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీ అధిష్టాలనుంచి టికెట్ల హామీ పొందేందుకు ప్రయత్నిస్తునా న్నరు. ఇందులో ముఖ్యంగా ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ తరపున బరిలో దిగాలని భావిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటి నుంచే నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలలో మునిగిపోయారు. జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి మిర్యాలగూడ అసెంబ్లీ స్థానంపై కన్నేశారు. ఇప్పటి రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపినట్లు సమాచారం. జానారెడ్డి మరో కుమారుడు కూడా సాగర్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు వినికిడి. మిర్యాలగూడ బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే భాస్కర్‌రావు తనయుడు సిద్దార్ద్ కూడా పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సూర్యాపేట నుంచికాంగ్రెస్ తరపున పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తనయుడు సర్వోత్తంరెడ్డి తీవ్రంగా పోటీ పడుతున్నారు. దామోదర్‌రెడ్డి తన రాజకీయ చాతుర్యంతో తన కుమారుడికి టికెట్ దక్కేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక భువనగిరి నుంచి బిఆర్ఎస్ తరపున ఉమా మాధవరెడ్డి తనయుడు సందీప్‌రెడ్డి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే జడ్‌పి చైర్మన్‌గా ఉన్న సందీప్ ఈసారి పైళ్ల శేఖర్‌రెడ్డికి కాకుండా తనకు టికెట్ వచ్చేలా కెటిఆర్‌తో మంతనాలు జరుపుతున్నారు. ఈ వారసుల గొడవలో ఎవరి పుట్టి మునుగుతుందో.. ఎవరిని అదృష్టదేవత పలకరిస్తుందో వేచి చూడాలి..

# అనధికారిక వెంచర్లపై కూపీలాగుతున్న జిల్లా యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయ భూములను నివాస యోగ్యమైన ప్లాట్లుగా చేసి అమ్మేసుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్టణాభివృద్ధి సంస్థలు లేదా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్(డీటీసీపీ) ఆమోదించిన లే అవుట్ తప్పనిసరి ప్రభుత్వం స్పష్టం చేసింది. అలా ఉంటేనే భూముల క్రయవిక్రయాలు జరపాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు స్పష్టంగా పేర్కొంది. డీటీసీపీ, పట్టణాభివృద్ధి సంస్థలు ఆమోదించిన లే అవుట్‌లలోని ప్లాట్లనే రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలని, ఇతర భూములన్నీ ధరణి కింద తహసిల్దార్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేయించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మండల తహసిల్దార్లకు రిజిస్ట్రార్ హోదా కల్పించింది. అయితే వీటిల్లోని లొసుగులను ఆధారంగా చేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు గుంట, గుంటన్నర భూములను కూడా వ్యవసాయ భూములుగా చూపిస్తూ ధరణి పోర్టల్ ద్వారా తహసిల్దార్ల వద్ద రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. నాలా కన్వర్షన్‌తో కొన్ని వ్యవసాయ భూములకు రియల్ వెంచర్లుగా మార్చాలంటే నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ అసెస్‌మెంట్ యాక్ట్(నాలా) కింద వ్యవసాయేతర భూమిగా మార్చడం తప్పనిసరి. అక్కడున్న పట్టణీకరణ పరిస్థితులను బట్టి తహసీల్దార్లు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా గుర్తించాల్సి ఉంటుండది. ఈ నేపథ్యంలో కొందరు రియల్టర్లు నాలా మార్పిడి లేకుండానే తహసిల్దార్లతో ధరణి కింద ప్లాట్లకు పట్టాలు ఇప్పిస్తుండగా, మరికొందరు రియల్టర్లు కొంత అడ్వాన్స్ అయ్యారు. కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిని ప్లాట్ల వారీగా విభజించి నాలా కన్వర్షన్ చేయించి గజాల చొప్పున రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మూడు పూలు ఆరు కాయలుగా క్రయవిక్రయాలు దర్జాగా జరుపుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ప్లాట్‌ల నాలా కన్వర్షన్ ఉంటే డీటీసీపీ, పట్టణాభివృద్ధి సంస్థల అనుమతులేమీ లేకుండానే రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్లు చేస్తున్నరన్న ఆరోపణలు లేకపోలేదు. డీటీసీపీ, రెరా చట్టాలన్నీ విస్మరించి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లన్నీ డీటీసీపీ, పట్టణాభివృద్ధి సంస్థల అనుమతులు లేకుండానే ప్లాట్లు చేస్తూ అమాయక వ్యక్తులకు అంటగడుతున్నారన్న ఆరోపణలు ఈ ప్రాంతంలో బలంగా వినిపిస్తున్నాయి. కాగా ఒక సర్వే నెంబర్‌లో 8 ప్లాట్లు అంతకాన్న ఎక్కువ మొత్తంలో విక్రయించాల్సి వస్తే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) అనుమతి తప్పనిసరి తీసుకోవాలనే నిబంధనలను సైతం ఉన్నాయి. గుండాల మండలంలోని మరిపడిగ, అనంతారం, వెల్మజాల తదితర గ్రామాల్లో అనధికారిక వెంచర్ల నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పూర్తిగా నిబంధనలను విస్మరిస్తూ తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ భూములను వ్యవసాయ యోతర భూములుగా నాలా కన్వర్షన్ ద్వారా మార్చుకుంటూ ప్రొసిడింగ్‌లు పొందుతున్నారు. ఇలా వ్యవసాయ భూములను వ్యవసాయ యోతర భూములుగా మార్చుకొని నాలా పొందిన వ్యక్తులు ప్రభుత్వం నుంచి అనుమతులను పొంది వెంచర్లు నిర్వహించాల్సి ఉంది. కాగా ప్రభుత్వం నుంచి వెంచర్లు నిర్వహించడానికి అనుమతులు పొందాలంటే వెంచర్లు నిర్వహించే ఏరియాలో పదో వంతు భూమిని గ్రామపంచాయతీ కార్యదర్శి పేరు మీద ప్రజల మౌలిక సదుపాయాల నిమిత్తం రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉంటుంది. ఇలా 10 శాతం భూములను కోల్పోవాల్సి వస్తుందని, రియల్ వ్యాపారస్తులు కొంతమంది దొడ్డి దారిన నాలా ప్రొసీడింగ్ ద్వారా రజిస్ట్రేషనన కార్యాలయంలో ప్లాట్లుగా ధరణి పోర్టల్ ద్వారా చేసిన పట్టా భూములను ప్లాట్లుగా గజాల తరహాలో క్రయవిక్రయాలుగా ఈ ప్రాంతంలో జోరుగా నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెతి కూడా చూడకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం పలువురు నిశితంగా ప్రశ్నిస్తున్నారు. స్థానిక తహసీల్దార్లు, రిజిస్ట్రార్లను మంచి చేసుకొని రియల్టర్లు అనధికారలే అవట్లు చేసి ప్లాట్లుగా విక్రయిఒస్తున్నారు.

డీటీసీపీ లే అవుట్‌తో చేసిన కొన్ని వెంచర్లకు కూడా రెరా అనుమతులు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఈ ప్రాంతంలో బలంగా వినిపిస్తున్నాయి. ప్రతి పట్టణ పరిధిలో ఇలాంటి వెంచర్లు పుట్టుకొస్తున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. రాజధానికి సమీపంలోనే గుండాల మండలం ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ మండలం వైపు కన్నేశారు. ఇటీవల అనంతారం, మరిపడిగ, వెల్మజాల తదితర గ్రామాల్లోని రియల్ వ్యాపారులు గుంట, రెండు గంఉటలు, మూడు ఐదు గుంటల చొప్పున నాలా పర్మిషన్ తీసుకొని సదరు భూములను గజాలుగా మార్చి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పట్టాల మార్పిడి జరిగినప్పటికీ నేటికి ధరణి పోర్టల్‌లో నాలా కన్వర్షన్ ఏసుకున్న వ్యక్తుల పేరు మీదనే సదరు భూములు దర్శనమిస్తుండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలను తుంగలో తొక్కుతూ తహసిల్దార్ కార్యాలయంలో నాలా అనుమతులు పొంది అవే భూములను దర్జాగా గజాల రూపకంగా మార్చి రిజిస్టర్ కార్యాలయంలో పట్టాల మార్పిడి జరుగుతున్న డాక్యుమెంట్‌లపై సమగ్ర విచారణ జరిపిస్తే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాలుగు నెలల్లో నోటిఫికేషన్ ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

నేర్చుకోవాలని, ఒక స్కూల్ దుస్థితిపై కేసిఆర్ మనువడు ఇమాన్ష్ చాలా చక్కగా వివరించి వారి తాత నిర్లక్ష్యమైన పాలనను కళ్ళకు కట్టినట్లు వివరించాడని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు లేక 6వేల స్కూల్‌లు మూతపడ్డాయని, ఫీజు రియంబర్స్మెంట్ లేక అనేక మంది విద్యార్థులు మధ్యలోనే ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో కళాశాలలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని శుద్ధ భవనాలు లేక ప్రైవేటు భవనాల్లో విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని అన్నారు. టీచర్లు లేకపోవడంతో విద్యార్థులకు స్కూల్‌కు వెళ్ళక ఇతర పనులకు వెళ్తూ జీవనోపాధి వైపు మల్లుతున్నారని అన్నారు. ప్రాథమిక విద్యపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలో విద్యను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎంపీ విమర్శించారు. ప్రభుత్వం డీఎస్సీ వేస్తుందనే ఆశతో నాలుగు లక్షల మంది అభ్యర్థులు కోచింగ్ తీసుకుని నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నెల రోజుల్లో నోటిఫికేషన్ ఇస్తామని, ఇవ్వనట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని ముందే కోమటిరెడ్డి ప్రకటించారు. మా ప్రభుత్వంలో ఎవరు ముఖ్యమంత్రి ఉన్నా విద్యకు మొదటి ప్రాదాన్యత ఇస్తామన్నారు. పీఏసీ సమావేశంలో టీఆర్టీపై చర్చిస్తామన్నారు. ఓట్ల కోసం స్కీముల పేరుతో మోసాలు చేస్తున్న కేసిఆర్‌కు నిరుద్యోగులు రానున్న ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఆత్మ బలిదానాలు చేస్తేనే తెలంగాణ ఏర్పడి ముఖ్యమంత్రి అయ్యాననది కేసిఆర్ మర్చిపోకూడదని, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి మోసం చేసి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి రాష్ట్రాన్ని అప్పుల పాటు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికార పీఠం నుండి దించేంతవరకు నిరుద్యోగులు మేల్కోవాలని కోమటిరెడ్డి పిలుపునిచ్చారు.

# పెరిగిన ధరలకనుగుణంగా డైట్ చార్జీల పెంపు

(మొదటి పేజీ తరువాయి..)



సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత సంక్షేమ శాఖల పరిధిలో గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యనందిస్తూ కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలకు ధీటుగా గురుకులాలను తీర్చిదిద్దుతున్నారు. కరిక్యులర్‌తో పాటు కోకరిక్యులర్ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలుపరుస్తూ విద్యార్థులను ఒక వైపు చదువులో మరో వైపు క్రీడలు ఇతర అంశాల్లో రాణించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటున్నాయి. క్రమం తప్పకుండా తరగతుల నిర్వహణతో పాటు స్టడీ అవర్స్, సబ్జెక్టుల వారీగా పలు పరీక్షలను నిర్వహించి విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందింపజేసి పరీక్షలకు సిద్ధం చేసి మెరుగైన ఫలితాలు వచ్చేలా ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల ఏర్పాటుకు పేద విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్యా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపడుతూ వారి పురోభివృద్ధికి పాటుపడుతుంది. ఈ నేపథ్యంలో సంక్షేమ శాఖల పరిధిలోని గురుకులాలతో పాటు పలు శాఖలకు అనుబంధంగా నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల డైట్ చార్జీలను 26 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు మరింత మంచి భోజనం అందించే దిశగా ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో 268 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, 327 మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలు, 206 మైనార్టీ గురుకుల పాఠశాలలు, 160 గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు సంక్షేమ హాస్టళ్లు కూడా నిర్వహిస్తున్నారు. ఆయా పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ప్రతి ఏటా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, పాఠ్య, నోట్ పుస్తకాలు, దుస్తులు, దుప్పట్లు, ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలను ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంది. మెను కూడా ప్రతి ఏటా పెంచుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి రాష్ట్రంలోని వివిధ సంక్షేమ గురుకులాలతో పాటు పలు శాఖలకు అనుబంధంగా నిర్వహిస్తున్న హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు 26 శాతం డైట్ చార్జ్లు పెంచుతూ ఈ నెల 22న ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల నుండే పెంచిన డైట్ చార్జీలు అమలులోకి వస్తాయని ముఖ్యమంత్రి కెసిఆర్ స్పష్టం చేశారు. మంత్రులతో ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ప్రభుతానికి నివేదిక సమర్పించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సబ్ కమిటీ ప్రతిపాదనలను ఆమోదిస్తూ అందుకు సంబంధించి ఫైల్‌పై సంతకం చేయడంతో ఈ నెల నుండే పెంచిన డైట్ చార్జీలు అమలు కానున్నాయి. రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులకు డైట్ చార్జీల పెంపుతో ప్రయోజనం కలగనుంది. ఇప్పటికే ఆయా పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్స్‌ను నియమించి నాణ్యమైన విద్యనందిస్తున్నారు. ఇంటర్మీడియెట్‌లో పదవ తరగతిలో ర్యాంకులు సాధించడంతో పాటు ఎంసెట్‌లో కూడా గురుకుల విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారు. ప్రభుత్వం సన్న బియ్యాన్ని ప్రవేశపెట్టి మంచి భోజనాన్ని అందిస్తుంది. ఈ క్రమంలోనే విద్యార్థులకు మరింత మంచి భోజనం అందించేందుకు డైట్ చార్జీలు పెంచింది. ముఖ్యంగా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. నూనె, పప్పు, అల్లం, గ్యాస్, కూరగాయల ధరలు నింగినంటాయి. ముఖ్యంగా టమాట కిలో రూ. 120 ధర పలుకుతుంది. ఈ క్రమంలో కేటరింగ్ కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు మరింత మంచిగా భోజనం అందనుంది. 3 ను ండి 7వ తరగతి వరకు విద్యార్థులకు ప్రస్తుతం నెలకు రూ. 950 డైట్ చార్జీలు చెల్లిస్తుండగా ప్రభుత్వం రూ. 1200కు పెంచింది. 8-10వ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం రూ. 1100 అమలు చేస్తుండగా రూ. 1400కు పెంచింది. ఇంటర్మీడియెట్ ప్రథమ స ంవత్సరం నుండి పిజి విద్యార్థులకు రూ. 1500 చెల్లిస్తుండగా రూ. 1875కు డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో లక్షలాది మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ప్రభుత్వ నిర్ణయం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మణిపూర్ ఘటన ప్రజాస్వామ్యానికి ముప్పు

మునగాల, జూలై 23 ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న అల్లర్లు, మూక దాడులు, మహిళలపై అరాచకాలు, తదితర అంశాలను సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండి స్తుందని సిపిఐ జిల్లా నాయకులు సిహెచ్. సీతారాం అన్నారు. మణిపూర్ లో కుకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలను వివస్త్రలను చేసి తీవ్రంగా దాడి చేసిన అనంతరం అత్యాచారం చేసి ఇద్దరు మహిళలను చంపిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ సంఘటన ప్రజాస్వామ్యానికి తీరని మచ్చలాంటి దన్నారు. భారతదేశం తలదించుకునేలా మణిపూర్ ఘటన చోటుచేసుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మణిపూర్‌లో కొన్ని జాతుల మధ్య జరిగిన వరుస ఘర్షణలతో రాష్ట్రం అట్టుడికి పోతుందని గుర్తు చేశారు. మణిపూర్ అల్లర్లను కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఈ అల్లర్ల వెనుక ఏ శక్తులు దాగి ఉన్నాయో కేంద్ర ప్రభుత్వం తేల్చాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఇంత జరుగుతున్నా ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదన్నారు. ఈ ఘటనలు జరిగి రోజులు గడుస్తున్నా అక్కడి ప్రభుత్వం




ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా మణిపూర్‌లో ఈ దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల వీరశేఖర్, కాసర్ల రాజేష్, సారెడ్డి రాఘవరెడ్డి, శివ, అమరోజు శివ, అక్కినపల్లి సాయి, దీక్షిత్, ముస్తఫా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డిని పరామర్శించిన శశిధర్‌రెడ్డి

అనంతగిరి, జూలై 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గునుకుల గోపాల్‌రెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి గోపాల్‌రెడ్డిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా మెరుగైన ఆరోగ్యం పొందాలని సూచించారు. ఆయన వెంట అనంతగిరి, చిలుకూరు జడ్పీటీసీలు కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు కాకనూరి నారాయణరెడ్డి, కొత్త వెంకటరెడ్డి, మారగాని వెంకన్న, కరిషె రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కరిషె దాసు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిషె పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## ఇంకుడు గుంతల పరిశీలన

నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని శ్రీరంగాపురం గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా క్లస్టర్ ఏపిడి అన్నారీ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇప్పటికే గ్రామంలో 95 శాతం ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి అయింది. మరో 5 శాతం ఇంకుడు గుంతల నిర్మాణ పనులు జరుగుతుండడంతో అన్నారీ పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ ఇ oకుడు గుంతల నిర్మాణ ప్రాముఖ్యతను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, సర్పంచ్ నాగేశ్వరరావు, ఏపీవో నరేష్, కార్యదర్శి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఫించన్ పెంపు పట్ల హర్షం

మునగాల, జూలై 23 ప్రభాతవార్త

రాష్ట్రంలోని దివ్యాంగులకు ఫించన్లు రూ. 1000 అదనంగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పేరెల్లి బాబు, వీరబాబు, వెంకన్న పేర్కొంటు న్నారు. అన్నారు. ఇంతకు ముందు దివ్యాంగులకు నెలకు రూ. 3016 ఫించన్ చెల్లించగా ప్రస్తుతం రూ. 1000 పెంచి రూ. 4016 ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమర్ధ నీయమన్నారు. పెంచిన ఫించన్లను జూలై నెల నుండి అమలు చేస్తామని ప్రకటించడం పట్ల పలువురు దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొనసాగుతున్న పంచాయితీ కార్మికుల సమ్మె

మునగాల, జూలై 23 ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరింది. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు కార్మికులు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 19,500 ఇవ్వాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించా లని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. అర్హత కలిగిన కారోబార్లు, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమణకు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.


## గీత కార్మికుడికి గాయాలు

నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు కాసాని గురుమూర్తి ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి ఆదివారం కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన చికిత్స నిమిత్తం హుటాహుటిన ఖమ్మం తరలించినట్లు బాధితుడు కుటుంబ సభ్యులు తెలిపారు. తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారడంతో గురుమూర్తి కింద పడి గాయపడ్డాడు.

## చంద్రశేఖర్ ఆజాద్ ఆశయాలను సాధించాలి

మాడ్గులపల్లి, జూలై 23 ప్రభాతవార్త



దేశ స్వాతంత్య్రం కోసం బ్రిటిష్ వారిపై పోరాడుతూ అమరవీరులైన యోధుల స్పూర్తితో నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమాలు చేయాలని డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, కెజికెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పతాని శ్రీనులున్నారు. ఆదివారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమర యోధుడు, విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 117వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు లింగస్వామి, ఎలిజాల రమేష్, సైదులు, విష్ణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మకు జూలకంటి ఘన నివాళులు

మాడ్గులపల్లి, జూలై 23 ప్రభాతవార్త



సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు, బొమ్మకల్లు మాజీ సర్పంచ్ బొమ్మకంటి అంజయ్య మాతృమూర్తి బొమ్మకంటి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందం జరిగింది. ఆదివారం నిర్వహించిన లక్ష్మమ్మ దశదిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డి పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మమ్మ మృతి చాలా బాధాకరం అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులు లింగస్వామి, సిపిఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను, ఐతగోని విష్ణుమూర్తి, సీనియర్‌నాయకులు మునగాల నారాయణరెడ్డి, ఎలిజాల రమేష్, వడ్డెగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగు ఫించన్ పెంపు హర్షణీయం

నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త

రాష్ట్రంలోని దివ్యాంగులకు ఫించన్లు రూ. 1000 అదనంగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు గురవయ్య, కృష్ణమూర్తి అన్నారు. ఇంతకు ముందు దివ్యాంగులకు నెలకు రూ. 3016 ఫించన్ చెల్లించగా ప్రస్తుతం రూ. 1000 పెంచి రూ. 4016 ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమర్ధనీయమన్నారు. జూలై నుండి పెంచిన ఫించన్లు అమలులోకి రానున్నాయి.

## వర్షంలో కార్మికుల సమ్మె

నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త


సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరింది. ఆదివారం వర్షంలో సైతం పంచాయితీ కార్మికులు సమ్మె చేపట్టారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు స్తంభించాయి. చెత్త చెదారం పేరుకుపోయింది. దోమల బెడద పెరిగింది. ప్రభుత్వం మాత్రం గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపక పోవడంతో కార్మికులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కనీసం చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వకపోవడం శోచనీయ మంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న, మండల గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చిమట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ. 25,116 విరాళం

నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నారాయణపురం గ్రామానికి చెందిన కాపర్తి వెంకటేశ్వర్లు - లక్ష్మి దంపతులు రూ. 25,116 ఆదివారం విరాళంగా అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. గతంలో దాతలు ఆలయంలో అభివృద్ధి పనులకు ఆర్థిక సహకారం అందించారని తెలిపారు.





# గుంతలతో నిండిన రహదారితో ఇక్కట్లు

నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త

స్థానిక గ్రామపంచాయితీ వద్ద ప్రధాన రహదారి గుంతలతో నిండి వర్షపు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతలు మరింత పెద్దగా తయారయ్యాయి. ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ తీవ్రమైంది. ఈ క్రమంలో గుంతలు మరింత లోతుగా మారుతున్నాయి. వర్షపు నీరు నిల్వ ఉండంతో వాహన చోదకులు గుంతల్లో గుద్దుకుని కింద పడిన సంఘటనలు చోటు చేసు కుంటున్నాయి. తాత్కాలిక మరమ్మత్తులు జరిపి వదిలేయడంతో గుంతలు తిరిగి యధాస్థితికి చేరుకున్నాయి. ప్యాచ్ వర్క్ చేసినప్పటికీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నది. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని 15 గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రహదారి పక్కనే చెరువు కట్ట ఉండడంతో చెరువులోని నీటి ఊట కూడా రహదారిపైకి వస్తుండడంతో గుంతలు మరింత అధ్వాన్నంగా తయారయ్యాయి. వర్షాలు కురిసినప్పుడల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో వాహన చోదకులు తెలియక గుంతల్లో కింద పడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతల మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరు



తున్నారు. ఇదిలా ఉండగా వర్షాలకు అంతర్గత రహదారులన్నీ చిత్తడ మయంగా మారాయి. సీసీ రోడ్లు నిర్మించడంతో సదరు వీధుల్లో రాకపోకలకు ఇబ్బంది లేదు. పలు వీధుల్లో మాత్రం నీరు నిల్వ ఉండి చిత్తడిమయంగా మారి ఇబ్బంది కలుగుతుంది. మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదమయంగా మారాయి. గ్రామపంచాయితీ కార్మికులు సమ్మెలో ఉండడంతో మురుగు కాలువల్లో వర్షపు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుంది.

# దివ్యాంగులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

కోదాడ రూరల్, జూలై 23 ప్రభాతవార్త

దివా ్యంగుల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దివ్యాంగుల పెన్షన్ రూ. 1000 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రూ. 750 పెన్షన్‌ను కొంత మందికి ఇచ్చి వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 3016కు పెంచిందన్నారు. తిరిగి అదే పెన్షన్‌ను రూ. 4016కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది దివ్యాంగులు ఉంటే అంత మందికి పెన్షన అందించిన మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమం త్రి కెసిఆర్‌కు దివ్యాంగుల పక్షాన



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపెట ఉపేందర్, గంధం పాండు, వంటిపులి రమా శ్రీనివాస్, నెమా ్మది దేవమణి, మేదర లలిత, కాళిదాసు వెంకటరత్నం, మౌలానా, బత్తుల ఉపేందర్, గట్ల కోటేశ్వరరావు, కుడుముల సైదులు, కుక్కడపు బాబు, షేక్ రహీం, సంగిశెట్టి గోపాల్, సిద్దల రాంబాబు, రాజు, గొర్రెముచ్చు రవి, పిడమర్తి శ్రీను, గుండెల శ్రీను, పులి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం అగ్రగామి

నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త



రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మండలంలోని కరివిరాల రైతు వేదికలో ఆదివారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు గంటల కరెంట్ సరిపోతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొనడం వారి తెలివితక్కువ తనానికి నిదర్శనమన్నారు. 24 గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతుభీమా తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. నేడు పక్క రాష్ట్రాల నుండి ఎంతో మంది కార్మికులు తెలంగాణకు వలస వస్తున్నారని పేరొ ్క న్నారు. కాంగ్రెస్ హయాంలో ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవని, మోటార్లు కాలిపోయేవన్నారు. మూడు పంటలు పండించే బిఆర్ఎస్ పార్టీ కావాలో, మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులు తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నర్సి రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు గోసుల రాజేష్, పుట్టా రమేష్, నాయకులు బడేటి చంద్రయ్య, పాలడుగు ప్రసాద్, సురేష్, అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, సర్పంచ్‌లు స్వరూపా వెంకన్న, పుల్లమ్మ, కృష్ణ, వీరస్వామి, వెంకటరెడ్డి, ఎంపిటిసిలు సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ట్రాక్టర్‌తో ప్రైవేట్ పనులు

మునగాల, జూలై 23 ప్రభాతవార్త



గ్రామపంచాయితీకి కేటాయించిన ట్రాక్టర్‌తో ప్రైవేట్ పనులు నిర్వహిస్తున్న సంఘటన మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయితీలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్య నారాయణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామపంచాయితీ ట్రాక్టర్‌తో ప్రైవేట్ కాంట్రాక్టర్లు, పెత్తందారుల అనుమతితో ప్రైవేట్ పనులకు వినియోగిస్తు న్నారని విమర్శించారు. ఆదివారం కాంట్రాక్టర్‌కు నిర్మాణ పనులకు వచ్చిన ఇసుకను తరలించేందుకు గ్రామపంచాయితీ ట్రాక్టర్‌ను వినియోగించడం విడ్డూరంగా ఉందన్నారు. సదరు విషయాన్ని పలువురికి తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని, దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో పలు రకాల ప్రైవేట్ పనులకు నిత్యం గ్రామపంచాయితీ ట్రాక్టర్ వినియోగించడం పట్ల ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ ట్రాక్టర్‌ను ప్రైవేట్ పనులకు వినియోగించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## మణిపూర్ ఘటన దేశానికి మాయని మచ్చ

కోదాడ టౌన్, జూలై 23 ప్రభాతవార్త




మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన సంఘటనకు కోదాడ నియోజక వర్గ క్రైస్తవ పాస్టర్లు ఆదివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ఈ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ మణిపూర్ మహిళలపై జరిగిన ఘటన యావత్ దేశం సిగ్గుపడేలా ఉందన్నారు. పాలకులు, ప్రభు త్వాలు ఏమి చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. మత రాజకీయాలు చేస్తూ మహిళలకు రక్షణ లేకుండా అయ్యిందని, బహుజన రాజ్యం వస్తే కఠిన చట్టాలు తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంటి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాంపాటి శ్రావణ్‌కుమార్, శ్యామ్, అజార్ బాబా, యరసాని కృష్ణ యాదవ్, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీ కృష్ణుడే

అనంతగిరి, జూలై 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు మాట్లా డుతూ భగవద్గీతను భోదించిన శ్రీ కృష్ణుడే జగద్గురువు అన్నారు. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు అభి ప్రాయం ప్రకారం త్రైత సిద్ధాంత భగవద్గీతలో శ్రీ కృష్ణుని నిజ భావంను పొందుపరిచారన్నారు. శ్రీ కృష్ణుడు జగద్గురువు అని నిరూపించారన్నారు. ప్రతి ఒక్కరు త్రైత సిద్ధాంత భగవద్గీత చదివి శ్రీ కృష్ణ పరమాత్మనే గురువుగా పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు దైద శ్రీనివాస్, చల్లా నర్సింహరావు, ముత్తవరపు శైలజ, షేక్ సైదా, జాస్తి శివరామకృష్ణ, తాత్య, కొణతాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులకు మధ్యాహ్నా భోజనం ఏర్పాటు

అనంతగిరి, జూలై 23 ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 18 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఆదివారం 18వ రోజు సమ్మెకు త్రిపురవరం గ్రామ సర్పంచ్ మందడి వీరమ్మ రంగారెడ్డి సంఘీభావం తెలిపి గ్రామపంచాయితీ కార్మికులకు మధ్యాహ్నా భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.



# అభివృద్ధి పథంలో సుద్దాల ముందడుగు

గుండాల ప్రభాతవార్త:

అభివృద్ధి పథంలో సుద్దాల గ్రామపంచాయతీ ముందు వరుసలో నిలుస్తుండడం అభినందనీయమని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గడమీది పాండరి అన్నారు. ఆదివారం ఆయనన సుద్దాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజల మౌలిక సమస్యలు తీర్చేందుకు గ్రామసర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండపల్లి మొగులాల్ బడక వెంకన్న, ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన నాయకులు గూడ మధుసూధన్‌గౌడ్, బిఆర్ఎస్ మండల కోశాధికారి కాసం నాగేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిర్యాల కుమార్, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి, యమగాని లక్ష్మి, బత్తినీ రాజు గౌడ్, జంపాల సోమన్న, దంతూరి భాస్కర్ గౌడ్, గూడ యాదయ్య గౌడ్, తానేష్



గౌడ్, బద్దుల నరసింహ, వట్టిపల్లి అంజయ్య, యమగాని కృష్ణయ్య, గూడ నరసింహ, బాలకృష్ణ, బత్తిని మల్లయ్య, రవి, కాసం శ్రీనివాస్, అర్చకులు వేప నరసింహామూర్తి, సరబోజు వెంకటేశ్వర చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీభూ వరహార మహాయజ్ఞం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి వారి దివ్య మంగళశాసనములతో డా.పి.టీ.జీ.ఎస్ కిషోరస్వామి యాజ్ఞిక వారి ఆధ్వర్యంలో భూ, గృహ, నిర్మాణ, వ్యవసాయ అనుకూలత, పర్యావరణ పరిరక్షణలకై నిర్వహించ తలపెట్టిన అష్టోత్తర (108) కుండాత్మక విశ్వశాంతి శ్రీభూ వరాహ మహాయజ్ఞాన్ని ఆదివారం యాదగిరిగుట్టలో పాత గుట్టకు వెళ్ళు దారిలో జీ.వీ.ఆర్.ఆర్.ఇన్‌ఫ్రాప్రైవేట్ లిమిటెడ్ వారి జీఎంఆర్ బృందావనం సముదాయంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంను సైతం లెక్కచేయకుండా ఏక కుండాత్మక యజ్ఞం శ్రీమాన్ విష్ణువర్ధన్‌రెడ్డి సమన్వమంతో జరిపించి అదే సమయంలో నిర్ణయించిన 108 కుండాల ఋత్వికులు వారి వారి స్వస్థలంలలో జరిపించు



విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిదంగా మరలా నిర్ణయించిన ఆగష్టు 13వ తేదీన 108 కుండములచే నిర్ణయించిన స్థలంలోనే తిరికి శ్రీ భూ వరాహ మహాయజ్ఞం జరిపించుటకు నిర్ణయించినట్లు తెలియజేశారు.

## ఎంబీబీఎస్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన లక్ష్మీ ప్రసన్నను సన్మానించిన పైళ్ళ

వలిగొండ, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ దివంగత మారగోని జంగల్‌గౌడ కుమార్తె మారగోని లక్ష్మీప్రసన్న నీట్ ఎంబీబీఎస్‌లో 1137 ర్యాంకుకు సాధించగా ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మారగోని పావని, మారగోని గోవర్ధని, మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్‌గౌడ్, మన్యం ప్రకాష్‌రెడ్డి, బల్గురి నరేష్‌రెడ్డి, ఉద్దగిరి, సైదులు పాల్గొన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఇంజ నరేష్

రాజాపేట, ప్రభాతవార్త :

తెలంగాణ టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం రాజాపేట మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు రాజాపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అద్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, ఎర్రోళ్ల బాబు, చల్లూరి పోచయ్య, కటకం గణేష్‌నేత, బల్ల మహేష్‌నేత, ఎం.డీ.ముగ్ధం, నెమలి మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటికి వెళ్ళి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఆదివారం మండల ప్రజా పరిషత్ అద్యక్షురాలు గోపగోని బాలమణి యాదగిరిగౌడ్ స్వయంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందజేశారు. ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరు అయ్యాయని ఎంపీపీ తెలిపారు. జక్కుల నర్సింహులు రూ.60వేలు, బాల్ద బుచ్చమ్మకు రూ.15వేలు విలువ గల చెక్కులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ మార్ల నాగరాజు, ఎం.డీ.అబీద్, బాల్ద నర్సయ్య లబ్ధిదారులకు అందజేశారు.

## 18వ రోజుకు చేరిన కార్మికులు సమ్మె

గుండాల ప్రభాతవార్త:

మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 18వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ మండల గౌరవ అధ్యకులు యమగాని గోపాల్ మాట్లాడుతూ.. 51 జీవోను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యకులు శేఖర్; ఉపాధ్యక్షులు ఇటుకల పరశురాములు, గిరిబాబు, రామకృష్ణ, రాములు, శ్రీను, శ్రీశైలం, నరసింహచారి, మల్లేష్, యాదమ్మ, ఆవుల సూరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపిన గ్రామపంచాయతీ సిబ్బంది

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల పెంపు చేయాలని, కారో బార్, బిల్ కలెక్టర్లను గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరకల స్వామి, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం యాదవ్, కోశాధికారి తూటీ కృష్ణ, ప్రచార కార్యదర్శి బుషీ శేఖర్, దానావత్ మల్లేష్; ముఖ్య బాలాజీ రాజు, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి, భువనేశ్వరి, ప్రభాకర్ పోచమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, వరమ్మ, ఆంజనేయులు, కృష్ణయ్య, ఆశీర్వాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఐలయ్య

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన గడిపే శ్రీకాంత్, సాగ లక్ష్మి కుటుంబాలకు చెందిన రెడు ఇండ్లు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిపోవడం వల్ల వారికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ బీర్ల ఐలయ్య ఆ రెండు కుటుంబాలకు ఆదివారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షం కారణంగా ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొంత రాములు, గ్రామశాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో ఉచిత వైద్య శిబిరం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో గొప్ప లింగారెడ్డి సహకారంతో సన్రైజర్స్ టీం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నకుచి రామ్మోహన్ శర్మ, ఎంపీటీసీ గిద్ద కరుణాకర్, సన్రైజర్స్ టీం సభ్యులు కాకారపు బాల్‌రెడ్డి, బీరకాయల అనిల్‌కుమార్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, సిరిపురం రామలింగం, గొప్ప మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, పాల నరేష్ గౌడ్, దానబోయిన మల్లేశం, వెంకటేశం, గుండ సత్తయ్య, గొప్పరాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మామిళ్ళ అమరేందర్‌రెడ్డి, ఎద్దు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- యువతరానికి ఆదర్శం**

*నల్లగొండటౌన్ జూలై 23 ప్రభాతవార్త*

స్వాతంత్ర పోరాటంలో పనిచేస్తూ 5వేల మంది మహిళలను సైన్యంగా ఏర్పాటు చేసిన ఘనత కామ్రేడ్ లక్ష్మి సెహగల్ అని లక్ష్మిసెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువతరానికి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మి సెహగల్ 11వ వర్ధంతి సభ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్యభవన ంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ లక్ష్మి సెహగల్ స్వాతం త్ర్య పోరాటంలో పని చేస్తూనే 5వేల మంది మహిళ సైనికులను తయారు చేశారన్నారు. విదేశీ వస్తువులను బహిష్కరించి మ ద్యపానాన్ని నిషేధించా లని ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. లక్ష్మి సెహగల్ సంవత్సర కాలంపాటు జైలు జీవితాన్ని బర్మాలో అనుభవించారని అనంతరం జరిగిన రాష్ట్రపతికి పోటీ చేసిన ఘనత దక్కిందన్నారు. లక్ష్మి సెహగల్ అఖిల భారత ప్రజా తంత్ర మహిళసంఘం వ్యవస్థాపకుల్లో ఒకరుగా, ఉపాధ్యక్షులుగా ఉండి దేశవ్యాప్తంగా ఉద్యమాలకు బాసటగా నిలిచారని నేటి ప్రభుత్వాలు నేటి



ప్రభుత్వాలు, పాలకులు నిరుద్యోగ ం, పేదరికం, దరిద్రం పెంచుతున్నాయి తప్ప ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. కులం, మతం పేరా దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అతా ్యచారాలు జరుగుతున్నాయని అరికట్టడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ కుమారి, సుప్రత్, కల్పన, మౌనిక, గీత, రాణి, కవిత, స్వప్న తదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణాలో ఉన్న నాయకత్వం అంతా టిడిపి నాయకులే

**టిటిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు**

*కట్టంగూర్, జూలై 23 ప్రభాతవార్త*

తెలంగాణలోని 17 పార్లమెంట్ సభ్యులు, 119 నియోజకవర్గాలలో శాసనసభ్యులు, గ్రామ సర్పంచ్లు, మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్లు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, అందరూ తెలుగుదేశం పార్టీ వారేనని, టిఆర్ఎస్ నాయకులు సొంతంగా తయారు చేసిన ఒక్క కార్యకర్త అయినా ఉన్నారా అని టిటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ఈమేరకు ఆదివారం ఆయన కట్టంగూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పై అధికారపార్టీ నాయకులు చేస్తున్నా ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకుండా 20 సంవత్సరాలు అవుతుందని,



ఐనా ఈరోజు తెలుగుదేశం పార్టీని, చంద్రబాబుని నిందిస్తున్నారని, రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడని, అయనతో చంద్రబాబు మాట్లాడిస్తున్నారని అంటున్నారు. అసలు ఈరోజు తెలంగాణా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో ఎదిగి నాడు ఎన్టీఆర్, చంద్రబాబు ప్రోత్సాహంతో నాయకులు ఐనవారు కాదా వీరంతా అన్నారు. ఈరోజు అటు భారాస, ఇటు కాంగ్రెస్, మరోవైపు బిజెపిలో ఉన్న నాయకులు తెలుగుదేశం పార్టీ వారు కాదా అని ప్రశ్నించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కట్టంగూర్, జూలై 23 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు 2005-2006 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన వారు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనం జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు, మెమొంటలోలతో ఘనంగా సన్మానించి గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పలు వురు విద్యార్థులు మాట్లాడుతూ దాదాపు 16 సంవత్సరాల తర్వాత పదో తరగతి బ్యాచ్ మళ్ళీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసంద ర్భంగా తమ గురువులైన రెడ్డిపల్లి సాగర్, పోగుల రాములుగౌడ్, పటేల్ నర్సిరెడ్డి, నాగిరెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిపోలు ప్రకాష్, గుండు నాగ రాజు, అంజిరెడ్డి, లక్ష్మి, మద్దెల పద్మ, జిల్లా కళావతి పాల్గొనగా విద్యార్థిని విద్యార్థులు మన్నెం వెంకటేశ్వర్లు, ఎరుకల వేణుకుమార్, బొల్లేపల్లి



వెంకన్న, రేఖల అశోక్, గుండ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎం.అశోక్‌ప్రసాద్, నాగా ర్జున, సరిత, దోమల సబిత, సతీష్, ఐ.రాజు, నాగమణి, మౌనిక, శిల్ప, శ్వేత పాల్గొన్నారు.

# నిరుపేద మృతురాలి కుటుంబానికి దైద ఆర్థిక సహాయం


*కట్టంగూర్, జూలై 23 ప్రభాతవార్త*



మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన ముదిరాజ్ కుటుంబానికి చెందిన నిరుపేద మహిళ సింగారపు కవితముదిరాజ్ మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని ఆదివవారం టిపిసిసి మాజీ కార్యదర్శి, నకి రేకల్ నియోకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్ పరా మర్శించారు. ఈ సందర్భంగా మృతు రాలి కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్య క్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, కేతేపల్లి మండలపార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సింగా రపు లింగయ్య, ఉపేందర్, గోగికార్ చంద్రశేఖర్, యాదగిరి, పెద్ది శ్రీకాంత్, గిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి సీటు సాధించిన శివాజీ ఆర్ధిక సహాయం

*పెద్దవూర, జూలై 23 ప్రభాతవార్త:*



పెద్దవూర మండలం పొట్టేవానితండాకు చెందిన రమావత్ శివాజీ ఐఐటీ సీటు సాధించినందుకు ముకుందాపురం గ్రామానికి చెందిన వన్ ఛాలెంజ్ ఫౌండర్ ప్రెసిడెంట్ డిఎస్‌పి వేణుగోపాల్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ వినోద్‌నాయక్, బలవర్ధిరాజు, సాగర్, రమేష్, నక్కల రామాంజిరెడ్డి, నాగేశ్వర్‌రావు, బాసునాయక్, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం

*కట్టంగూర్, జూలై 23 ప్రభాతవార్త*



పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల సాధనకు గత 18రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారిని పట్టించుకోవడంలేదని సిఐటియూ జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య విమర్శించారు. ఆది వారం ఆయన మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జరుగు తున్న పంచాయతీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీ భావాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పంచాయతీ కార్మికులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి దీక్షలను విరమింపజేయాలన్నారు. ఈ దీక్షలలో పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు కత్తుల రామలింగయ్య, పొన్న అంజయ్య, తాటి కొండయ్య, కాసర్ల స్వప్నారెడ్డి, నర్సింగు శ్రీను, పాలడుగు బాలకృష్ణ, వినోద్, ఏకుల యాదమ్మ, గూడుగుంట్ల వెంకటయ్య, కత్తుల శ్రీను, చిలుముల రవి, రాంబాబు, నాగయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*పెద్దవూర, జూలై 23 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడకు చెందిన పిల్లి శంకర్ అను అతను తన బంధువులు ఎలిమినేటి మైసయ్య, సిలోవు వెంకటరమణ మిర్యాలగూడ నుండి దేవరకొండకు వారి బంధువుల ఇంటికి వెళ్తుం డగా మధ్యాహ్నం సమయంలో పెద్దవూర మార్కెట్‌యార్డ్ వద్దకు వచ్చే సరికి అదే సమయంలో హైద్రాబాద్ వైపు నుండి పెద్దవూర వైపుకు వస్తున్న లారీ డ్రైవర్ అనిల్‌రెడ్డి అను అతను లారీని అతివేగంగా, అజా గ్రత్తగా నడిపి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టాడని తెలిపారు. దీంతో కారు నడుపుతున్న పిల్లి శంకర్(39) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరికి తీవ్రగాయాలైయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. మృతుడి భార్య రాధిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఆనందయోగి తెలిపారు. మృతునికి ఒక కుమారుడు కూతురు ఉన్నట్లు తెలిపారు.

# ఉడత మల్లయ్య మృతి బాధాకరం

*దేవరకొండ,23జులై,ప్రభాతవార్త:*



దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంకు చెందిన ఉడుత మల్లయనయ మృతి బాధాకరం అని ఆదివాసి జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు. ఆదివారం ఉడుత మల్లయ్య కుటుంబాన్ని పరా మర్శించి ,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు జబ్బు ఉమ్మయ్య యాదవ్, మోతీరాం నాయక్, నేనావత్ నాగార్జున నాయక్, వర్రె వెంకటేశ్వర్లు, సైదులు, ఉడుత శివ, వెంకన్న, వెంకటయ్య, కుంభం అనిల్, ఉడుత కొండల్, శంకర్ ఉడుత, కాటమోని శేఖర్, సత్యనారాయణ గౌడ్, శ్రవణ్, శంకర్ వర్రె, ఉడుత రమేష్, విక్రమ్ పగిళ్ల ,పంగ మణికంఠ, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,23జులై,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,పురపాలక, ఐటి శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా



అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటి శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక్ష రామారావు జన్మదిన వేడుకలు జిల్లా లోని గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ వేడుకలలో ప్రజా ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.




# అందరి సహకారంతో మండల సమగ్రాభివృద్ధికి కృషి





**ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు**

**తోపుచర్లలో ఇంటింటికి నల్లానీరు ఇవ్వకపోతే దీక్షచేస్తా**

**మండల కోఆప్షన్ మెంబర్ మౌలాలి అల్టిమేటం**

*మాడ్గులపల్లి, జులై 23 ప్రభాతవార్త*

అందరి సహకారంతో మూడు నియోజకవర్గాల పరిధిలోని మాడ్గులపల్లి మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు అధ్యక్షత వహించగా జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులు తమ శాఖలకు చెందిన అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలో మిషన్ భగీరథ పనులు చేపట్టి పూర్తి చేస్తున్నప్పటికీ నేటికి ఇంటింటికి నల్లానీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి సమావేశంలో మండిపడ్డారు. మిషన్ భగీరథ పథకం పనులు పూర్తి చేసి నాలుగేళ్లు గడుస్తున్నా తోపుచర్ల గ్రామంలో ఇప్పటికీ ఇంటింటికి నల్లానీరు రాకపోవడం దుర్మార్గం అన్నారు. ఈవిషయమై పలుమార్లు అధికారులు, మండల సభ మృష్టికి తీసుకొచ్చినప్పటికీ అధికారుల్లో ఏమాత్రం చలనం కన్పించడం లేదని, ఏమి చేయలేక కండ్లులేని కబోదిగా ఉండాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడి వారంలోగా ఇంటింటికి నల్లానీరు అందించినట్లయితే తోపచర్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరాహారదీక్ష చేస్తానన్నారు. జిల్లా కో–ఆప్షన్ మెంబర్ మహ్మద్ మోసిన్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అదికారులను ఉపేక్షించేది లేదన్నారు. మండల సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మండల సభలో తీర్మానించి కలెక్టర్‌కు పంపనున్నట్లు ఎంపిపి తెలిపారు. ఈకార్యక్రమంలో జితేందర్ రెడ్డి, ఎంపిటిసిలు యాతం కళింగరెడ్డి, కత్తి కనకారెడ్డి, కొత్త దశరథ, బట్టు రాధ, వెన్నగోవర్ధనమ్మ, మసిముక్కు రజిత, సర్పంచులు పోరెడ్డి కోటిరెడ్డి, నాంపల్లి శ్రీశైలం, సింగం శివ, మహ్మద్ అగాఅబ్జాల్, ఎంపిఓ సైదానాయక్, ఎంఈఓ బాలాజీనాయక్, ఎపిఎం నిజాముద్దీన్; ఎపిఓ శ్రీనివాసరెడ్డి, ఎంపిఓ రవికుమార్, ఉద్యానవన విస్తరణాధికారి అనంతరెడ్డి, వైద్యాధికారులు డా.సుచరిత, డా.సత్యనారాయణ, పశు వైద్యాధికారి డా.పల్లవి, ఏఈఈలు నరేష్, రవికిరణ్, ఎంఆర్ఐ రేణుక, అంగన్వాడీ సూపర్‌వైజర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పెన్షన్ పెంపు హర్షనీయం : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, జూలై 23 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు పెన్షన్‌ను రూ.1వెయ్యి పెంచడం హర్షనీయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులకు పెన్షన్ పెంపు పట్ల దివ్యాంగులు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి బాణా సంచా పేల్చారు. అనంతరం దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్

*వేములపల్లి, జులై 23 ప్రభాతవార్త*

నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదుచేసి ఆదివారం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14రోజుల రిమాండ్‌కు పంపించినట్లు వేములపల్లి ఎస్ఐ శ్రీను తెలిపారు. వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన కోదాటి శ్రీనివాస్ ఒక టివి ఛానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన కందుల నాగిరెడితోపాటు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి రూ.42లక్షలు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో పాటు డబ్బు తిరిగి చెల్లించకపోవడంతో బాధితుడు కందుల నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మిర్యాలగూడ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం జరిగిందని నిందునికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించడం జరిగిందన్నారు. ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన నిందితులను చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని నూనె గూడెం గ్రామపంచాయతీ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న పాలడుగు అరవింద్ ఆదివారం గుండెపోటుతో చనిపోయాడు.



మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*నకిరేకల్, జూలై 23 ప్రభాతవార్త :*



నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏర్పుల సైదులు మాతృమూర్తి, నకిరేకల్ మున్సి పాలిటిలోని 10వ వార్డుకు చెందిన కందాళ మోహన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు.

## ప్రభుత్వ పథకాలలో ఎమ్మెల్యేల నిర్ణయాత్మకం గులాబీమయం చేయడమే

*నకిరేకల్, జూలై 23 ప్రభాతవార్త :*



దళితబంధు, గృహలక్ష్మి, వృత్తిదార్ల లక్ష రూపాయల ప్రభుత్వ పథకాలలో అధికార ఎమ్మెల్యేలను నిర్ణయాత్మకంగా వ్యవహరించడం గులాబీ లమయం చేయడమేనని పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట స్వామి అన్నారు. నకిరేకల్‌లోని గుడిపాటి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథ కాలలో లబ్ధిదారుల లిస్టులను అధికార ఎమ్మెల్యేలు చూసిన తరువాతనే ఫైనల్ చేయాలని ప్రకటించడం చరిత్రలో ఎన్నడు జరగలేదన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల భాగస్వామ్యం తొల గించి, సామూహిక గ్రామ సభలలో లబ్ధిదారుల ఎంపిక నిర్ణయించా లన్నారు. అర్హులందరికి దళితబంధు అమలు చేయాలని, గ్రామాలు, మున్సిపాలిటీలలో ఖాళీ స్థలాలు ఉన్న పేదలందరికి గృహలక్ష్మి అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో దుర్గం జలందర్, గూడపూరి పిచ్చయ్య, కోట సతీష్, దుర్గం సైదులు, సర్వయ్య, వెంకన్న, రూబిన్, నాగయ్య, బిక్షం, ఎల్లయ్య, యాదగిరి, పాపయ్య, పురుషోత్తం, జానయ్య, సైదులు, సాలయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఎంఎల్ఎ

*కొండమల్లేపల్లి, జులై 23 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండలంలోని గన్యానాయక్ తండాలో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# రోడ్డు ఇలా...రాకపోకలు సాగేదెలా?

**- ప్రతిపాదనలకే పరిమితమైన రోడ్డు నిర్మాణం**
**- గుంతలమయంగా ఇటుకలపహాడ్‌కు వెళ్లే రోడ్డు**
**- గ్రామానికి నిలిచినపోయిన ఆర్టీసీ బస్సు సర్వీస్**
**- అత్యవసర సమయాల్లో గ్రామానికి రాని అంబులెన్స్**





**శాలిగౌరారం 23 ప్రభాతవార్త:** అధికారులు అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులకు, వాహనదారులకు రవాణా కష్టాలు తప్పడం లేదు. మోస్తరు వర్షం పడిన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. పాలకులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న గాని మోక్షం లభించడం లేదు. ఏటా వర్షకాలంలో రాకపోకలు స్తంభించి ప్రజలకు నానా ఇబ్బందులు తప్పడం లేదు. తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామానికి ఉన్న రోడ్డు మార్గం పూర్తిగా దెబ్బ తినడంతో ఆ గ్రామ ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. మూసి ప్రాజెక్టు పరిధిలోని ఇటుకలపహాడ్ గ్రామంలో ప్రభుత్వ ఇసుక క్వారీ కొనసాగడంతో లారీలతో ఇసుకను తరలించడం వల్ల ఇటుకలపహాడ్ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. అత్యవసర సమయాల్లో గ్రామానికి అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదు. ఇసుక రవాణాతో మాదారం కలాన్-ఇటుకలపహాడ్ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. ఇటుకలపహాడ్ గ్రామం చుట్టూ మూడు వైపులా మూసి ప్రాజెక్టు నీరు నిల్వ ఉండడంతో ఆ గ్రామానికి వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గం ఒకటే దిక్కు. మాదారం కలాన్ నుంచి ఇటుకలపహాడ్‌కు 3.5 కిలోమీటర్ల దూరం ఉంది. దశాబ్ధ కాలం క్రితం ఈ రోడ్డును బిటీ రోడ్డుగా అభివృద్ధి చేశారు. ఆ తర్వాత కొంత ప్యాచ్ వర్క్ చేశారు. ప్రస్తుతం రోడ్డు మొత్తం 3.5 కిలోమీటర్లు పూర్తిగా దెబ్బతిని వాహనాల రాకపోకలకు వీల్లేకుండా మారడంతో గ్రామ ప్రజలు, ప్రయాణికులు నానా అవస్థలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై ప్రయాణించే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలు వచ్చినప్పుడు గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతల పుణ్యమా అని గ్రామానికి వచ్చే ఆర్టీసి సర్వీస్ బస్సు కూడా నిలిచిపోయింది. గ్రామానికి అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి ఏర్పడిందంటే ఈ రోడ్ల పరిస్థితి ఊహించవచ్చు. మూసీ ప్రాజెక్టు డీ షిల్టింగ్‌లో భాగంగా ఇటుకలపహాడ్ గ్రామ సమీపంలో గల ప్రాజెక్టు పరిధిలో నాలుగు సంవత్సరాలుగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రోజుకు వందల సంఖ్యలో ఇసుక లారీలు ఓవర్ లోడుతో ఈ రోడ్డుపై ప్రయాణించడంతో రోడ్డు ధ్వంసమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బిటీ రోడ్డు అయినప్పటికి నేడు ఇది మట్టి రోడ్డులా మారింది. ఇటుకలపహాడ్ రోడ్డును అభివృద్ధి చేయాలని రెండు సంవత్సరాల క్రితం గ్రామాన్ని సందర్శించిన సమయంలో కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు విన్నవించారు. అందుకు స్పందించిన వారు వీలైనంత త్వరలో రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ నేటికి వారు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాదారం కలాన్ నుండి ఇటుకలపహాడ్ వరకు బీటీ రోడ్డు వేయాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# ప్రభుత్వ గ్రామకంఠం భూములు అన్యాక్రాంతం

**- కబ్జాదారులకు పంచాయతీ కార్యదర్శి అండ**



**మునుగోడు జూలై 23 ప్రభాతవార్త :** గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి సమగ్ర సమాచారం సేకరించి ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే పంచాయితీ కార్యదర్శి తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ గ్రామంలోని గ్రామకంఠం భూములను, ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవలసిన అవసరం ఉంటుంది. అలాంటిది తమ విధులను తుంగలో తొక్కి ప్రభుత్వ భూములను కాజేసిన కబ్బాదారులకు అండగా నిలిచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలపరిధిలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రామకంఠం భూములు, ప్రభుత్వ భూములలో పంచాయితీ కార్యదర్శి తమ చేతివాట ం ప్రదర్శించి కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారు. గత కొద్దిరోజులుగా గ్రామంలో అక్రమ కబ్జాదారులు వేగం పెంచి ఎలాంటి అనుమతులు లేకుండా అ క్రమంగా ఇంటి నిర్మాణం పనులు జరుపుతున్నారు. గ్రామ పంచాయితీ పాలకవర్గం,ప్రజలు గ్రామకంఠం భూములను, ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి రక్షించాలంటూ పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. అక్రమ ఇంటి నిర్మాణదారులకు తూతు మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జివో.ద్వారా ప్రభుత్వ భూములలో ఇంటి నిర్మాణం కలిగి ఉండి నిరుపేద కుటుంబాలకు చెందిన వారైతే ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయనుంది. ఈ జివోలను ఉపయోగించుకొని కొంతమంది అ క్రమ ఇంటి కబ్జాదారులు పంచాయితీ కార్యదర్శి ఇచ్చిన ధృవీకరణను ఉపయోగించి విద్యుత్ మీటర్లను పొందారు. ఈ విద్యుత్ మీటర్ల ద్వారా వచ్చిన బిల్లును ఆదారంగా చేసుకొని ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 58, 59 జివోను ఉపయోగించి కబ్జాదారులు అక్రమ ఇంటి నిర్మాణాలను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని చూస్తున్నారని గ్రామ ప్రజాప్రతినిధులు, పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారించి అక్రమ కబ్జాదారుల నుండి గ్రామకంఠం భూములను, ప్రభుత్వ భూములను రక్షించాలంటూ గ్రామస్థులు కోరుతున్నారు.

# డబల్ బెడ్రూం ఇండ్లముందు గ్రామస్తుల ఆందోళన



**చింతపల్లి,23జులై,ప్రభావార్త:** మా గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్రూం ఇల్లులు మాగ్రామస్తులకే చేందాలని,వేరే గ్రామాలవారికి మాగ్రామంలో నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తామని అనడం విచారకరమని చింతపల్లి మండల పరిధి అనాజిపురం గ్రామంలో ఆదివారం డబల్ బెడ్ రూమ్ ఇల్లుల ముందు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేసి ఆంధోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అనాజీపురం గ్రామంలో 25 డబల్ బెడ్‌రూమ్‌లు నిర్మించగా ,ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు ఆగ్రామంలో 32 కుటుంబాలను లబ్దిదారులుగా గుర్తించారని, మా గ్రామస్తులకే ఆ ఇండ్లు కేటాయించాలని అన్నారు.ఉమంతలపల్లి గ్రామస్తులను కలిపి డ్రా తీసి లబ్దిదారులకు ఇళ్లు కేటాయిస్తామనడం బాధకరమన్నారు.1986 బద్దు చౌహాన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మాగ్రామాన్ని ఏర్పాటు చేసి 32 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటికే అదే ఇళ్లలో తాము నివసిస్తున్నామని, ఇప్పుడు అవి శిధిలావస్థలో ఉండి,వర్షాకాలం వస్తే కడు దయనీయంగా ఉన్న ఈ ఇళ్లలోనే నివసిస్తూ ఇబ్బంది పడుతున్నామని,మా గ్రామస్తులకే ఇండ్లను కేటాయించి న్యాయం చేయాలని కోరారు.మాగ్రామం ఉమంతాలపల్లి గ్రామ పంచాయితీపరిధిలో ఉన్నప్పటికీ మా గ్రామానికి ఎలక్షన్‌లలో తప్ప ఎప్పుడు ఏ ప్రజా ప్రతినిధి రాలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో కూడా మా ఊరి ప్రజలు గుర్తు రానప్పుడు మాగ్రామంలో నిర్మించిన ఇళ్లులు ఎందుకు ఇతరులకు ఇవ్వాలని ప్రశ్నించారు.స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ స్పందించి మా గ్రామంలో ప్రభుత్వ అధికారులతో సర్వే నిర్వహించి మా గ్రామంలో నిర్మించిన ఇండ్లు మాకే అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా గ్రామంలో బిసిలకు ఒక్క ఇంటిని కూడా కేటాయించకపోవడం బాదాకరమన్నారు. ఉమంతలపల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గరు వ్యక్తులను లబ్దిదారులుగా గుర్తించారని అన్నారు.ఇట్టి సమస్యపై పున: విచారణ చేసి నిజమైన లబ్దిదారులను గుర్తించి అర్హులకు మాత్రమే ఇళ్లను అందజేయాలని కోరారు.డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఏండ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంతో అవి శిథిలావస్థకు చేరి ,ఇండ్లపై కప్పుపై నీరు నిలుస్తున్నాయని, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ఇళ్ల పంపిణిలు చేసి నిరుపేదల ఇండ్ల కలను నిజం చేయాలని అన్నారు.అధికారులు స్పందించి మరోసారి సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించి వారికే ఇండ్లు అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ మల్లయ్య, వెంకటమ్మ,దుబ్బ శ్రీను, లక్ష్మయ్య, పార్వతమ్మ, బుగ్గమ్మ, జి.పార్వతమ్మ, అంజమ్మ, చంద్రమ్మ, సాయిరెడ్డి, రవి, శ్రీనివాస్‌రెడ్డి, శివ, పరమేష్, సందీప్, వజ్రమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**- అధిష్టానం విభేధాలు లేకుండా చొరవ తీసుకోవాలి - డీసీసీ అధ్యక్షులు కుంభం**

**వలిగొండ, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కాంగ్రెస్ అడ్డంకిగా భువనగిరిలో మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల నుండి భువనగిరిలో కాంగ్రెస్ క్యాడర్ సిద్ధంగా ఉందని, ఈ నెల రోజుల నుండి క్యాడర్‌లో అమోయయం నెలకొందని అన్నారు. 2018 ఎన్నికల్లో భువనగిరిలో కాంగ్రెస్ ఓడిపోయిందని కాంగ్రెస్ ప్రజల గుండెలో పదిలంగా ఉందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సాటుమాటు మీటింగ్‌లు ఏర్పాటు చేసి బీసీని తెరపైకి తెచ్చి క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తున్నాడని, ఆయన గెలుపుకో తాను ఎంత కష్టపడి భువనగిరిలో మెజార్టీ రప్పించానని ఆ గెలుపు నాకు మూడు నాళ్ల ముచ్చటే అయ్యిందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబంలా ఉండి గెలిపించుకోవాలి తప్ప ఇలాంటి కక్ష్య సాధింపు రాజకీయం చేయవద్దని అన్నారు. అధిష్టానం భువనగిరిపై దృష్టి గ్రూపు రాజకీయాలు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత భువనగిరిలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయే స్థితితో ఉందని అన్నారు. నెల రోజుల క్రితం వరకు కూడా భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ప్రజల నోటు వింటుంటే ఆ సంతోషం ఉండేదని, ఎంపీ ప్రోత్సహంతోనే క్యాడర్ దెబ్బతింటుందని, ఈ లాంటివి పునరావృత్తం జరుగకుండా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కాంగ్రెస్ శ్రేణులు ఒక్కటై భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం పత్తిరెడ్డి, కంకల కిష్ణ య్య, ఎంపీపీ నూతి రమే ష్ రాజు, మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, బద్ధం సంజీవరెడ్డి, గరిసే రవి, బత్తిని లింగయ్య, సహదేవ్, నగేష్, కొండూరు సాయి, కాసుల వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖల



# సాగర్ దేవాలయాల్లో వరుస దొంగతనాలు

**- కొరవడిన పోలీసుల నిఘా**
**- నెలలు గడుస్తున్న దొరకని దొంగలు**
**- సిసి కెమెరాలు ఉన్న కేసులను ఛేదించడంలో పోలీసుల జాప్యం**

**నాగార్జునసాగర్, జులై 23,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో దొంగలు తాళాలు పగులగొట్టి, తలుపులు తెరిచి వెండిని బంగారాన్ని దోచుకొని వెళ్ళిన సంఘటన శనివారం చోటు చేసుకుందని ఎస్సై సురేష్ తెలిపారు. దొంగతనం విషయాన్ని తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీం ని పిలిపించి వేలిముద్రలను స్వీకరించినట్లు తెలిపారు. శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో నాలుగు కేజీల వెండి ఇతర ఆభరణాలు అలాగే శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి బంగారు పుస్తెల దొంగలించారని వారు తెలిపారు. ఆలయ కమిటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గత కొన్ని నెలలుగా ఈ దొంగతనాల పరంపర కొనసాగుతూనే ఉన్నది. నెలలు గడుస్తున్న దొరకని దొంగలు సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మారాయి. ముత్యాలమ్మ దేవాయలంలో దొంగతనం జరగడం ఇది మూడోసారి, అయ్యప్ప స్వామి దేవాలయంలో రెండుసార్లు ఫైలాన్ కాలనీ, హిల్ కాలనీలో ఇండ్లలో వరుసగా దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఈ విషయంలో విఫలమవుతున్నారు. పెట్రోలింగ్, దేవాలయాల వద్ద నిఘా మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైన ఉందని కాలనీవాసులు కోరుతున్నారు.



# రాయరావుపేటలో ఘనంగా బోనాల ఉత్సవాలు



బీబీనగర్, జూలై 23 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు గ్రామస్తులు బోనాల వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. వేడుకల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు బొర్ర సంతోష రమేష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించగా కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

**గూడూరులో..**

మండలంలోని గూడూరు గ్రామంలో బోనాల వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డిని బిజెపి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నాషబోయిన సాయి తదితరులున్నారు.

## చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, జూలై 23 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 10వ వార్డులో నిర్మించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. కాలనీలో పర్యటించి మౌలిక సమస్యలను తెలుసుకున్నారు. అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన బిసి కమ్యూనిటి హాల్‌ను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఎండి.బాబా షరీఫ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, తాడూరి పరమేష్, పోలోజు శ్రీనివాసచారి, సుర్వి బాలరాజు, చాంద్‌పాషా, మారుపాకల నరేష్, బుట్టి యాదయ్య, కల్వకుంట్ల రవి తదితరులున్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల..



చౌటుప్పల్, జూలై 23 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని 10వ వార్డుకు చెందిన పంతంగి శివశంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరమార్శించారు. అదే విధంగా 11వ వార్డుకు చెందిన గోశిక స్వాతి మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరమార్శించారు. బంగారిగడ్డకు చెందిన షాదీఖానా చైర్మన్ ఎండి.ఖలీల్ తండ్రి మృతి చెందగా ఆ నివాసాన్ని సందర్శించి పరమార్శించారు. అనంతరం 17వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ తండ్రి భిక్షపతి దశదిన కర్మలో ఆయన పాల్గొని చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. భిక్షపతి చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ పార్టీ నాయకులు, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల ఎంపిపి ఆధ్వర్యంలో బ్రాహ్మణ సమారాధన



కొండమల్లేపల్లి, జులై 23 ప్రభాతవార్త

ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వర స్వామి, సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణులకు కొండమల్లేపల్లి మండల ఎంపిపి దంపతులు రేఖశ్రీధర్‌రెడ్డి సమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గారపాటి భాస్కర్ శర్మ మాట్లాడుతూ అదికస్య అధికం ఫలం అను నానుడి శిరసావహిస్తూ అధిక శ్రావణమాసంలో భానుపంచమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో మంచిదని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ బ్రాహ్మణులు సర్వదా పూజనీయులని వాకికి అన్నసమారాధన చేయడం దక్షిణ తాంబూలాలు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని, బ్రాహ్మణులకు ఏ ఇబ్బంది కలిగిన ఏ అవసరం వచ్చినా మేము వారికి అండగా ఉంటామని వారికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమానంతరం ఎంపిపి దంపతులకు దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం శాలువాతో సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఈకార్యక్రమంలో కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, వైస్‌ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పెద్దిశెట్టి సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఘంటసాల శివప్రసాద్, కోశాధికారి రవిప్రసాద్, పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, నేరేడుగొమ్ము గణేష్ శర్మ, చింతపల్లి శ్రీనివాసశర్మ, సురభి సత్యనారాయణ, వైద్యుల కృష్ణమూర్తి శర్మ, జయప్రకాశ్ శర్మ, శశికుమార్ శర్మ, ఉప్పాల శ్రీకాంత్, దేరం సతీష్ శర్మ, గాదె కిషోర్ శర్మ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన

కొండమల్లేపల్లి, జులై 23 ప్రభాతవార్త

మణిపూర్‌లో జరిగిన గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన ఘటన దేశంలో వెలుగుచూసిన వచ్చిన ఘటనలపై ఆదివారం కొండమల్లేపల్లి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షుడు చిట్యాల గోపాల్ మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన గిరిజన మహిళ నగ్నంగా ఊరేగింపు సామూహిక అత్యాచారం ఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఈఘటనకు పాల్పడిన దోషులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన కఠినంగా శిక్షించి ఉరితీయాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు చిట్యాల గోపాల్, జిల్లా నాయకులు అందుగుల లక్ష్మినారి, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు ఆదిరాల రమేష్, ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి ఎదుల ఎల్లయ్య, మండల నాయకులు ఆదిరాల రాముల, గ్రామ కార్యదర్శి నవసు అంజయ్య, వెంకటేశ్, గోవర్ధన్, సైదులు, లచ్చయ్య, ముత్యాలు పాల్గొన్నారు.



## 18వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల నిరసన దీక్షలు

బీబీనగర్, జూలై 23 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవదిక దీక్షలు ఆదివారం నాటికి 18వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై సానుకూల ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. న్యాయమైన సమస్యలను సత్వరం పరిష్కరించి ప్రజలకు ఎలాంటి పారిశుద్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపి రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదతమ్మ, పాశం బాలయ్య, మంద యా దగిరి, సిలివేరు రమేష్, వంగూరి బాలరాజు, కొరిమెళ్ల మాధవి, తొర్రి యాదగిరి, మార్కండేయ, కె.స్వామి, చినాల భవాని, ఉట్ల లింగమ్మ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరిక



బీబీనగర్, జూలై 23 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో బిఆర్‌ఎస్, బిజెపి పార్టీల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మునిగాల కృష్ణ, గంగయ్య, గాండ్ల నాగేష్, పచ్చిమట్టల కృష్ణ, బాలరాజు, బాలయ్య, మల్లేశం, స్వామి, నరసింహా, ప్రేమేష్, మధుసూదన్, భానులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమకంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల రమేష్, గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు దండెం ప్రభాకర్, వెంగల భూపాల్‌రెడ్డి, కవాడపు శివారెడ్డి, కందాడి వెంకటరామిరెడ్డి, మునగాల సంజీవ, వెంగళ శేఖర్‌రెడ్డి, ఎండి.జాంగీర్, దండెం రవీందర , చెవుల కరుణాకర్‌రెడ్డి, మూల వేణు, చెవుల సురేందర్‌రెడ్డి, నోముల యాదిరెడ్డి, మునిగాళ్ల కొడంల్, జంగయ్య, లింగస్వామి తదితరులున్నారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల నిరసన దీక్షలు



సంస్థాన్‌నారాయణపురం, జూలై 23 ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయతీ కార్మికుల జెఎసి పిలుపు మేరకు నారాయణపురంలో చేపట్టిన నిరసన దీక్షల్లో భాగంగా ఆదివారం సిఎం కేసిఆర్‌కు దండం పెడుతూ కార్మికులు శాంతియుతంగా తమ నిరసనను తెలిపారు. ఈ సంరద్భంగా ముత్యాల చంద్రకాంత్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని అవలంభిస్తుందని, తక్షణం న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలగోని జంగయ్య, భాస్కర ఈశ్వర్, నరసింహాచారి, లక్ష్మయ్య, సురేష్, మారయ్య, యశోద, సుశీల, ముత్తమ్మ, మంగమ్మ, కోమ, విజయ, రఘు, సత్తయ్య, రాములు, గాలయ్య, లక్ష్మమ్మ, గాలమ్మ, సుజాత తదితరులున్నారు.

# దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మిర్యాలగూడ క్రైం, జూలై 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో జిఒ 58,59 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ, 9వ వార్డు ప్రకాష్‌నగర్‌కాలనీల్లో దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో 1368 దరఖాస్తులు అందాయని,వాటి పరిశీలన కోసం ఐదుగురు తహశీల్దార్ బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. విచారణ అనంతరం ప్రభుత్వం నిర్ధరిత రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, తహశీల్దార్లు అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, 9వ వార్డు ఇంచార్జి ఐల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూత

హాలియా, ప్రభాతవార్త, జూలై 23:

అర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేయూతనందిస్తున్నారు. ఈసందర్భంగా ఆదివారం అనుముల మండలంలోని 14వ మైలు , పాలెం, చింతగూడెం, రామడుగు, యాచారం, మారేపల్లి, పులిమామిడి, శ్రీనాధపురం గ్రామాల్లోని 37 మంది నిరుపేద కుటుంబాలకు 5వేల రూపాయల చొప్పున అర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు, గిరిజనులకు వికలాంగులకు, అనాధులకు వృద్దులకు, అసరగా ఉండేందుకు ఈసేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనుమదిరాజ్, రాములు, వెంకట్‌రాంరెడ్డి, రాములుగౌడ్, గుండెబోయిన వెంకన్న, వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, పమ్మి జనార్దన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేష్, పగిళ్ల వెంకన్న, బుర్రి రాంరెడ్డి, అజాంద్‌ఖాన్, మట్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనునాయక్, సుదర్శన్‌రెడ్డి, శ్యామ్, రామకృష్ణారెడ్డి, తేరా అచల్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, శివానందరెడ్డి, కోటేష్, రమేష్, చారి, లింగస్వామి, శ్రీనాధ్, ముస్తాఫా, వెంకన్న, గంగయ్య, కీరం, సైదాచారి, ఫౌండేషన్ సభ్యులు రాయనబోయిన చిరంజీవి, గోగుల మహేష్, బైరం రవి తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి:కొండేటి వెంకట్

మిర్యాలగూడ రూరల్, జూలై 23 ప్రభాతవార్త



మణిపూర్‌లో గిరిజన మహిళల పట్ల అమానుషానికి పాల్పడ్డ నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం ప్రతినిధులతో కలిసి అబేద్కర్ విగ్రహానికి వినతిపత్రమిచ్చి నిరసన తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పాలకులు కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు దైద సత్యం, షెడ్యూల్ కులాల సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల సూర్యనారాయణ, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉబ్బపల్లి కాశయ్య, గూడపూరి శ్రీనివాస్, పోరా రామకృష్ణ(అర్‌కె), అంజయ్య, సురేందర్, మంద శ్రీనివాస్, కొండేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతోనే అరోగ్యం

మిర్యాలగూడ క్రైం, జూలై 23 ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతోనే అరోగ్యమని మాజీ కౌన్సిలర్ బావండ్ల పాండు అన్నారు. అదివారం పట్టణంలోని రవీంద్రనగర్‌కాలనీ గ్రీన్‌సిటీ వెంచర్‌లో స్థానికులతో కలిసి శ్రమదానం చేశారు. ఇండ్ల మధ్య నిల్వ చేరిన వర్షపు నీరు, కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దేవోజి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు ప్రధాని బాధ్యత వహించాలి

మోత్కూరు, ప్రభాతవార్త :



మణిపూర్‌లో కృత్రిమ ఘర్షణలు చేలరేగి ఆరని మంటలలో కాలుతుంటే ఏమి పట్టనట్లు నీరో చక్రవర్తి లాగా మోడీ వ్యవహరిస్తూ మనుషుల మధ్య మతాల మధ్య చిచ్చు రాజేసి దేశాన్ని అస్థిరతకు గురి చేసి కేంద్రప్రభుత్వం మత రాజకీయంతో పబ్బం గడుపుతుందని ఆరోపించారు. సున్నిత అంశం అయిన యూనిఫాం సివిల్‌కోడ్ బలవంతంగా అమలు చేయాలని భావిస్తున్న ఈ సందర్భంలో ఈ అల్లర్లు లేవడం దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని, చిన్న రాష్ట్రం అయినా మణిపూర్‌లోనే అరికట్టలేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చెలరేగితే నీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం ఆపుతుందా ..? అల్లర్లు సృష్టించాలి మైనార్టీలను బూచిగా చూపించాలి .. ఓట్లు దండుకోవాలని మోడీ భావిస్తున్నారని ఆరోపించారు. ఈ రాజకీయ అనాగరికతతో ఇదే విధంగా చూస్తూ పోతే దేశం ప్రమాదంలో నెట్టి వేయబడుతుందని, కాబట్టి రాజకీయం ఓట్లు పక్కన పెట్టి మణీపూర్‌లో శాంతిభద్రతలు కాపాడాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివదేహానికి నివాళులర్పించిన బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆత్మకూరు మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్ల మల్లారెడ్డి ఆదివారం మరణించగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయ్యిలయ్య పుల్ల మల్లారెడ్డి పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. పుల్ల మల్లారెడ్డి కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు

## మణిపూర్ ఘటనపై క్రైస్తవుల శాంతి ర్యాలీ

హాలియా, ప్రభాతవార్త, జూలై 23:



మణిపూర్‌లో జరిగిన ఘటనకు నిరసనగా నాగార్జునసాగర్ ఫాస్టర్స్ ఫెలోషిప్, జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో హాలియాలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ నంద్యాల ఎలీషారావు మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి అత్యాచారం జరిపిన మానవ మృగాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ పెదమాము దేవిడ్‌రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోలే దేవిడ్, రమేష్, రవికుమార్, దేవిడ్‌నాయక్, కందుల సామేలు, సూర్యనారాయణ, ఏసుచరణ్, రాజ్‌పాల్, జాన్‌మార్క్, జోసఫ్, సురేష్, మనోహర్, దైవజినులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

హాలియా, ప్రభాతవార్త, జూలై 23:



రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్క రక్తపు బొట్టు ఒక జీవితాన్ని కాపాడుతుందని హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. చంద్రశేఖర్ అజాద్ 117వ జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో అదివారం దాతృత ఫౌండేషన్ అధ్వర్యంలో తల్సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని జరపాలన్నారు. అదే విధంగా దాతృత ఫౌండేషన్ సభ్యులు కాంసాని వెంకట్‌రెడ్డి, పోలేపల్లి పునీత్, అనుముల అనిల్, టీం సభ్యులను వారు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమానికి వచ్చిన యువతకు ఫౌండేషన్ నల్గొండ ఇన్‌చార్జ్ కాంసాని శంకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, అన్ని గ్రామాల యువకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

త్రిపురారం,23జూలై,ప్రభాతవార్త:

రాగడప గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లం వెంకటేశ్వర్లు మాతృమూర్తి బొల్లం లింగమ్మ ,నీలాయిగూడెం గ్రామానికి చెందిన జమ్మిశెట్టి సబ్బమ్మలు ఆదివారం మృతి చెందడంతో వారి కుటుంబాలను బ్లాక్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్ ,ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.వారి వెంట పార్టీ జిల్లా సంయుక్త క్యాదర్శి ఆలంపల్లి జానయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిబి రవి,తదితరులు ఉన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి ధరఖాస్తు స్వీకరణ

త్రిపురారం,23జూలై,ప్రభాతవార్త:

గ్రామీణ ఉపాధిహామి పథకం ,హార్టీకల్చర్ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వంప్రోత్స హకాలను అందిస్తుందని త్రిపురారం ఎంపిడివో అలివేలు మంగమ్మ తెలిపారు. ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి డ్రిప్ సౌకర్యంతో పాటు నగదు ప్రోత్స హకాలు అందిస్తుందన్నారు. 5ఎకరాలలోపు అనువైన భూమిని కలిగి, ఉపాధిహామి జాబ్ కార్డు ఉన్నఎస్సీ,ఎస్టీ,చిన్న,సన్నకారు రైతులు అర్హులని పేర్కొన్నారు.దానికి సంబందించిన మొక్కలు మామిడి,నిమ్మ,దానిమ్మ, బత్తాయి, జిడిమామిడి,మునగ,ఆపిల్,బెర్,డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి ,పండ్ల తోటల పెంపకానికి రాయితీ పొందడానికి ఈ నెల 31వరకు ధరకాస్తు చేసుకోవాలని అన్నారు. ఆసక్తి గల రైతులు తమ సమీపంలో ఉన్న సంబందిత పంచాయితీ సెక్రటరీ, ఏపివో, టెక్నికల్ అసిస్టెంట్, ఈసి,ఫీల్డ్ అసిస్టెంట్ అదేవిదంగా ఏఈవో ,ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి, ఏవో, ఏఈఓ ఎంపిడివో ఎంపివోలకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

## -సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



*భువనగిరి, ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కార్మికులను ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 18 రోజులు చేరుకున్న ఒదసర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ .. భువనగిరి మండలం కునూరులో గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు నేటికి రూ.3వేలు మాత్రమే ఇస్తే కుటుంబం ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా అనేక గ్రామాలలో వస్తున్న వేతనాలను పంచుకోమని చెప్తున్నారని ఇది సరైందని కాదని అన్నారు. కనీసం పండుగ సెలవులు, ఆదివారం సెలువుల కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. పారిశుద్ధ్య సమస్యతో వర్షకాలంలో ప్రజలు అనారోగ్యానికి గురయ్యేప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రెడ్డబోయిన ఐలయ్య, నాయకులు స్వామి, మచ్చగిరి, అనిత, బుజ్జమ్మ, అంజమ్మ, కొటేష్, భిక్షపతి, శ్రీనివాస్, రామచంద్రం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి

## -డీసీసీ అధ్యక్షులు కుంభం

*వలిగొండ, ప్రభాతవార్త :*

18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేలా శిభిరానికి ఆయన చేరుకుని మాట్లాడారు. నేటి రోజుల్లో డ్రైవింగ్ లైసెన్స్ ముఖ్యమని, యువతకు లైసెన్స్ అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత లైసెన్స్ పొందేందుకు వెసలు బాటు కల్పించినానని, అందురు సద్వినియోగం చేసుకుని లైసెన్స్, ఎల్‌మెట్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, రాచమల్ల తిరుపతి, పాలకూర వెంకటేశం, ఎమ్మె మల్లేశం, మైసొల్ల ప్రవీన్, పల్లెర్ల రాజు, మారగోని నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న స్వయంభూ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం డైరెక్టర్ ప్రాసిక్యూషన్ ఆఫ్ తెలంగాణ వై.జయంతి, తెలంగాణ ఐజీ తరుణ్‌జోషి ఐపీఎస్‌లు కుటుంబసమేతంగా విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం దేవస్థాన అదికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు.



# వట్టిపల్లి ఆధ్వర్యంలో బిజేపీలోకి చేరికలు

*రాజాపేట, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం బసంతపురం గ్రామంలో పలువురు ఆదివారం బిజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్కూరి వెంకటేష్, భీమగాని భిక్షపతి, గొల్లపల్లి స్వామిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మెండు మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి నారెడ్డి చంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ భీమగాని శివగౌడ్, ముఖ్యకార్యకర్త గొల్లపల్లి వెంకటేష్‌గౌడ్, జంగిటి నరేష్, పిల్లిట్ల భరత్, జంగిటి నర్సయ్య, తప్పటి సాయి, వడ్లకొండ రాజు, మెండు తిరుపతిరెడ్డి, ములకలపల్లి నర్సింహులు, మహిళలు జంగిటి అండమ్మ, స్వర్ణ, పిల్లిట్ల లలిత, నవనీత, సులోచన, బండ కింది స్వరూప, జంగిటి లక్ష్మి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బుల్లెట్ మాధురిచంద్ర

## -రూ.1లక్ష సేకరించి బాధిత కుటుంబానికి అందజేసిన బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి



*రాజాపేట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా బిజేపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి రూ.1లక్ష విరాళాన్ని సేకరించి ఆదివారం బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలలోకి వెళితే దేవరకొండ గాందీనగర్‌కి చెందిన కృష్ణమురారి గత మూడు సంవత్సరాలుగా హైద్రాబాద్‌లోని ఫీర్జాధిగూడలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగించే వారు. అయితే గత 5 రోజుల క్రితం తన చిన్న కూతురు ప్రమాదవశాత్తు రెండవ అంతస్తుపై నుండి పడిపోవడంతో తలకు తీవ్రమైన దెబ్బ తగిలి కోమాలోకి వెళ్ళి పరిస్థితి విషమంగా ఉండడంతో విషయం తెలుసుకుని చలించిపోయిన బిజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి చంద్ర ఎలాగైనా పాపని కాపాడాలనుకుంది. జరిగిన విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అనేక మంది తనను నమ్మి పెద్ద ఎత్తున స్పందించడంతో రెండు రోజులలో పాపకు రూ.1లక్షల ఆర్ధిక సహాయాన్ని పాప తండ్రికి అందజేసింది. ఏ బంధం లేని తాను అంత పెద్ద మొత్తాన్ని తండ్రికి అందిస్తుంటే పాప తల్లిదండ్రులు కన్నీటి పర్యాంత ౼మయ్యారు. ఈ సందర్భ ంగా మాదురి మాట్లాడుతూ .. తన మీద నమ్మకంతో సహాయం చేసిన తన పూర్వ విద్యార్థిని, విద్యార్థులకు, బంధువులకు, మిత్రులకు, సోషల్ మీడియా ద్వారా స్పందించిన వివిధ రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. తను చెప్పిన చదువు కేవలం కళాశాల గోడలకే పరిమితం కాలేదని, చదువుతో పాటు సంస్కారం నేర్చుకున్న తన విద్యార్థులకు మాధురి చంద్ర ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కానీ ఆర్థిక సహాయం చేసిన అందరూ రికవరీ అయ్యి క్షేమంగా ఇంటికి తిరిగొస్తుందని అనుకున్నారు కానీ .. అంతిమయాత్రకు ఉపయోగపడతాయని అనుకోలేదని మాధురి చంద్ర కన్నీరుపెట్టుకున్నారు.




# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జూలై 23 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్త కొత్తగూడెంలో వ్యక్తి హత్య

*ఆత్మకూర్‌ఎస్, జూలై 23, ప్రభాతవార్త:*

మక్త కొత్తగూడెం గ్రామానికి చెందిన తిప్పర్తి వెంకన్న తండ్రి వెంకటయ్య, తిప్పర్తి నాగయ్య తండ్రి వెంకటయ్యలు ఇద్దరు అన్నతమ్ముల్లు, ఇద్దరి మధ్య ఒక ఎకరం భూమి గురించి ఈ నెల రెండవ తేదీన సాయంత్రం 7 గంటలకు గొడవ జరుగగా ఇట్టి గొడవలో అన్న వెంకన్నను తమ్ముడు నాగయ్య తమ్ముని బార్య నగమ్మలు కలసి గొడ్డలితో వెంకన్న మెడమీద నరుకగా బలమైన గాయం కాగా చికిత్స నిమిత్తం మొదటగా సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తరువాత ఖమ్మం స్వర్శ హాస్పిటల్‌కు తీసుకెళ్లి మెరుగైన వైద్యం గురించి గాందీ హాస్పిటల్‌కి తరలించగా ఎటువంటి పురోగతి లేకపోవడంతో తిరిగి నిన్న అనగా 22/07/ 2023 న సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకురాగా నిన్న రాత్రి చనిపోయినాడని మృతుని పెద్ద కుమారుడు ఏడుకొండలు ఆదివారం మధ్యాహ్నం పిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది. మృతునికి ఇద్దరు కుమారులు, మృతుడు వ్యవసాయ కూలి, మృతుని వయస్సు 54 సంవత్సరాలు.

# బొల్లు హర్షిత్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

## - రూ.10వేలు ఆర్థిక సహాయం

*మునుగోడు జూలై 23 ప్రభాతవార్త*



మండలపరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన బొల్లు హర్షిత్ గతవారం రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలిసిన మునగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారి కుటుంబానిక పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆదివారం మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార యృక్రమంలో మండలపార్టీ ఉపాధ్యక్షులు గుర్రం అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు వరికుప్పల హనుమంతు, మాజీ ఎంపిటిసి గుర్రం యాదయ్య, కోఆప్షన్ కృష్ణయ్య, వార్డుసభ్యులు రెడ్డిమల్ల రాంశంకర్, ఉడుత శ్రీశైలం, చినయాదయ ్య, రాజు, సైదులు, బొల్లు శ్రీను, మాడుగుల వెంకన్న, జానీ తదితరులు పాల్గొన్నారు.

# గీతాకార్మికులందరూ ఉద్యమించాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**
గీతాకార్మిక సంక్షేమం కోసం వృత్తిని కాపాడుకోవడం కోసం గీతాకార్మికులందరూ ఉద్యమించాలని గీత పనివార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం మోత్కూరు మండల కేంద్రంలోని మోత్కూరు కేఆర్ భవన్‌లో గీతా పనివార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 15 మండలాల నుండి కౌన్సిల్ సభ్యుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పనివార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ పాల్గొని కే.ఆర్.భవన్ ముందు ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ధర్మభిక్షం గీతా పనివార్ల సంఘం స్థాపించిన నాటి నుండి నేటి వరకు గీతా కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తూ సొసైటీల ఏర్పాటుకు నిర్విరామంగా కృషి చేశారని అన్నారు. గీతా కార్మికులందరూ కుల వృత్తిని కాపాడుకోవడం కోసం కార్మికులందరూ ఉద్యమించాలని ఆయన కోరారు. అటు సొసైటీకి 5 ఎకరాల నుండి 10 ఎకరాల వరకు భూమిని కేటాయించాలని తాటి చెట్టుపై నుండి పడిన మరణించిన కార్మికుడికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వృత్తి పెన్షన్‌ను రూ.2వేల నుండి రూ.5వేలు పెంచాలని ఆయన డిమాండ్



చేశారు. గీతా కార్మికుల సంక్షేమ సమస్యలపై నిర్విరామంగా కార్మికులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గీతా పనివార్ల సంఘానికి కూడా ప్రభుత్వానికి ఎంతో కొంత పన్ను చెల్లించే విధానం ఉండాలని దానితో గీత కార్మికుల కోసం పోరాటం చేయడానికి ప్రభుత్వం హక్కు ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి జానాల దామోదర్‌రెడ్డి, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు హరిశ్చంద్ర, ఉప్పల ముత్యాలు, పైలు సత్తయ్య, జిల్లా గీతా పనివార్ల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభు, యాదయ్య, గాజుల యాదగిరి, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు అన్నెపు వెంకట్, కొలుకుర మల్లేశం, నానగోని మాణిక్యం,మెరుకు మల్లేశం, ఎల్లంకి మహేష్, కౌన్సిల్ సభ్యులు బోడ సుధర్శన్, భీమగాని నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలి -సీపీయం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
మతోన్మాద ఉన్మాదానికి బలైన మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలని, ఈ ఘటన ప్రతి భారతీయుడిని కలచి వేసిందని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మకూరు(ఎం) మండల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మణిపూర్ ఘటనకు నిరసన తెలిపిన అనంతరం మాట్లాడుతూ .. దేశంలో మోదీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి ఎక్కడ చూసినా మత ఘర్షణలు, దళితులపై, మైనార్టీలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు ఎక్కువ అయ్యాయని, బిజేపీ తన మతోన్మాద విధానాలతో మణిపూర్‌లోకులాల మధ్య, జాతుల మధ్య చిచ్చు పెట్టి ఒక వర్గం వారు మరొక వర్గం వారిని కించ పరిచేలా రెచ్చగొట్టారని అన్నారు. అందులో



భాగమే మణిపూర్ ఘటన అన్నారు. సభ్య సమాజం తలదించుకునే ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, మల్లెల శ్రీశైలం, ఎరుకల పాపయ్య, చెరువురాములు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ అంశం ఉసెత్తకపోవడం శోచనీయం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు మందుల పరుశరాములు అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ పాల్గొని మాట్లాడుతూ .. ఈ వర్షాకాలం పార్లమెంట్ సమావేశాలలోనే ఏబీసీడీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బిజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చట్టబద్ధ కల్పిస్తానని చెప్పి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు వర్గీకరణ అంశంపై మాట్లాడకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే వర్షాకాల పార్లమెంట్ సమావేశంలోనే ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కుమ్మరికుంట్ల గణేష్, ఎమ్మెఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కొంపెల్లి వెంకటేష్, మండల సీనియర్ నాయకులు పంది రవీందర్, ఉపేందర్, నరసింహా, శ్రీను, రామచందర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాడి ఆవును దానం చేసిన కుమారులు

**-దాతల సహకారంను సద్వినియోగం చేసుకోవాలి**

**-సామాజిక ఉద్యమ నాయకులు కడారి వెంకటేష్**

**భువనగిరి, ప్రభాతవార్త :**
జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దుంబాల ప్రతాపరెడ్డి, ఆయన భార్య దుంబాల రంగమ్మల జ్ఞాపకార్థం ఆయన వారసులు దుంబాలు ప్రతాపరెడ్డి, దుంబాల శ్రీనివాసరెడ్డి, మ్యాక శశికళలు ఆదివారం భువనగిరి మండలం రాయగిరిలోని సహృదయ అనాధ ఆశ్రమానికి పాడి ఆవును దూడతో సహా దానం చేశారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ .. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆయన కుమారులు, కూతురు రూ.40వేల విలువ చేసే పాడి ఆవును ఆశ్రమానికి దానం చేయడం గొప్ప విషయమని అన్నారు. ఆశ్రమానికి దాతలు చేసిన సహకారంను ఆశ్రమ నిర్వహకులు సద్వినియోగం



చేసుకోవాలని ఆయన కోరారు. ఆశ్రమంలోని సుమారు 55 మంది వృద్ధులకు పౌష్టికాహారం అందించాలని దాతలు చేసే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు నాలుగు లీటర్ల పాలను ఇచ్చే పాడి ఆవును దానం చేయడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దుంబాల రంగమ్మ ప్రతాప్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ దుంబాల ప్రతాప్‌రెడ్డి, సభ్యులు దంబాల రత్న, తోటకూరి సత్తిరెడ్డి, కల్వకోట గోపిచారి, చాకలి రాజు, మల్లయ్య, గణేష్, సహృదయ అనాధ ఆశ్రమం నిర్వహకులు యాకూబ్‌బీ చోటూ, అఖీమ్, సహృదయ అనాధ ఆశ్రమంలోని వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# హరితహారం మొక్కల పంపిణీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆత్మకూరు (ఎం) మండలంలోని ఆదివారం హరితహారం మొక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, బిల్ కలెక్టర్ సుదర్శన్, ఉపాధి హామీ సిబ్బంది సీసీ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ జయంతి

**భువనగిరి, ప్రభాతవార్త :**



దేశభక్తుడు, స్వతంత్ర్య సమరయోధుడు, ఆంగ్లేయులను దేశం నుండి తరిమి ఒకట్టి భారతీయుల్లో స్వతంత్రోద్యమ అగ్ని జ్వాలలను రగిలింపచేసి దేశభక్తిని భారత జాతి నరనరాల్లో ఇనుమడింపజేసిన భారతమాత ముద్దుబిడ్డ చంద్రశేఖర్ ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని జిల్లా గ్రంధాలయ కార్యాలయంలో చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, పట్టణ యూత్ అధ్యక్షులు పెంట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిలీం, టీవీ డ్యాన్సర్ అసోసియేషన్ కమిటీ మెంబర్‌గా భరత్‌కుమార్

**భువనగిరి, ప్రభాతవార్త :**
భువనగిరి పట్టణంకు చెందిన ప్రముఖ డ్యాన్సర్ నమిలే భరత్‌కుమార్ తెలుగు ఫిలీం అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్ అసో సియేషన్ కమిటీ మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా ఇండస్ట్రీలో మరిన్ని పదవులు అలంకరించి మంచి భవిష్యత్తును కలగాలని ఆకా ఙ్క్షించారు. అన్ని రంగాల్లో రాణి ంచి భువనగిరికి మంచి పేరు ప్ర



ఖ్యాతలు తేవాలని ర్యాకింగ్ డ్యాన్స్ గౌరవ అధ్యక్షులు సున్నం నరసింహా, శ్రీనివాస్ (క్లాసికల్), ఉమేష్, నరేష్, స్వామిలు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.




## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**తుంగతుర్తి 23 ప్రభాతవార్త**

మణిపూర్ ఘటన యావత్ భారతదేశాన్ని, ప్రపంచాన్ని నివ్వరపోయేలా చేసిందని దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దేశంలో నిరంకుశ పరిపాలన కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. ఆదివారం మణిపూర్ ఘటనకు నిరసనగా మండల కేంద్రంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఇప్పటివరకు వంద మందికి పైగా చనిపోయారని 300 మందికి పైగా గాయపడ్డారని 10,000 సైన్యం మోహరించిన దారుణాలు ప్రతిరోజు చోటు చేసుకోవడంలో అంతర్యమేమిటని అన్నారు. మణిపూర్‌లో జరిగిన ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ప్రశాంతతకు నిలయమైన ఈశాన్య రాష్ట్రం బిజెపి పరిపాలనలో ఇలా తయారైందని మండిపడ్డారు. ఇప్పటికి రాష్ట్రం తీవ్రమైన హింసతో రగిలిపోతుందని మెయిటి, కుకీ తెగల మధ్య వైరం రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకుంటూ సృష్టించిన హింసలో అనేక మంది సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారని భారీ స్థాయిలో ప్రజలు నిరాశ్రయులుగా మారుతున్నారని భారీ ఆస్తి నష్టం జరుగుతుందని అన్నారు. ఈ ఘటనకు మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని మోడీ, అమిత్‌షాలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నూతనకల్ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, ఒరుగంటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదవులపై రాజకీయ కక్ష తగదు: వెంకటేష్ యాదవ్

**ఆలేరు, జూలై 22, ప్రభాతవార్త:**

యాదవులపై రాజకీయ కక్ష తగదని శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శిరమైన వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంలోని వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడం మేము తీవ్రంగా ఖండిస్తాం ఉన్నా అని ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య యాదవులపై కక్ష సాధింపు దోరణి కొనసాగించడం జిల్లా యాదాద్రి యాదవ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. యాదవులపై రాజకీయ కక్ష కొనసాగితే భవిష్యత్తులో ఆలేరు నియోజకవర్గంలో యాదవులు మీకు తగిన బుద్ధి చెపుతారని మీ యొక్క రాజకీయ భవిష్యత్తును నియోజకవర్గంలోని యాదవ సోదరులందరూ మీకు ఓటుతోనే సమాదానం చెప్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టి



రమేష్‌యాదవ్, కార్యదర్శి జక్కుల వెంకటేస్‌యాదవ్, కావటి స్వామియాదవ్, గుండేటి శ్రీనివాస్‌యాదవ్, ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, ఆత్మకూర్ మండల కూరెళ్ల సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్యయాదవ్, జింకల రామకృష్ణయాదవ్, జింకల భరత్‌యాదవ్, గాజుల చంద్రయ్యయాదవ్, సొంటెం ప్రవీణ్‌యాదవ్, శిర బోయిన నరేష్‌యాదవ్, రాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**ఆలేరు, జూలై 23, ప్రభాతవార్త:**

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో భజరంగ్ యూత్ వారి వార్షికోత్సవం సందర్భంగా వీఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 60 మందికి పైగా రక్తదానం చేయడంతో దీనికి సహకరించిన ఎంఎస్ఎన్ బ్లడ్ సెంటర్ కృతజ్ఞతలు తెలుపుతూ గతంతో పోలిస్తే రక్తదానం పట్ల యువతకు అవగాహన చైతన్యం పెరిగిందని, మనం ఇచ్చే కొద్దిపాటి రక్తం ఎంతోమంది అబాద్యలకు వారి కుటుంబాలలో వెలుగు నింపుతుందని పేర్కొన్నారు. ఇంతమంది యువకులు రక్తదానం చేయడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, నియోజకవర్గ



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందారాజుగౌడ్, పులిపలుపుల మహేస్, భజరంగ్ యూత్ అద్యక్షులు సీస శివ, లక్కాకుల సంతోష్, మండల్ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కలకుంట్ల లోకేస్, బరిగే శ్రీనివాస్, మల్లెల శ్రీకాంత్, అగ్గిడి ఆంజనేయులు, మాకాసూద్, కాసుల బాస్కర్, అయిలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆధ్వర్యంలో అన్నదానం

**ఆలేరు, జూలై 23, ప్రభాతవార్త:**



శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో పోచమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అద్యక్షులు మొరిగాడి వెంకటేష్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేష్, ఆడెపు బాలస్వామి, అంబాల హరీష్, పత్తి వెంకటేష్, పత్తి సిద్దులు, నారా నవీన్, రాంమూర్తి, బైరుపాక నరేష్, యాదగిరి, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కోఆప్షన్ మెంబర్లుగా మహేష్, మల్లేష్

**ఆలేరు, జూలై 23, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కోఆప్షన్ మెంబర్లుగా పులిపలుపుల మహేష్, మోరిగడి మల్లేష్ అద్యక్షులు గానగాని శంకర్‌గౌడ్ అద్యక్షతన కార్యవర్గ సభ్యులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి బలోపేతానికి కృషి చేస్తానని, నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గణగాని నర్సిహులు, ప్రధాన కార్యదర్శి మొరిగాడి బాలరాజు, డైరెక్టర్లు మొరిగాడి విద్యాసాగర్, గణగాని రాము, దూడల ప్రవీణ్, కోఆప్షన్ సీసా సత్తయ్య, గణగాని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల సన్నిదానానికి విరాళం అందజేత

**తుంగతుర్తి 23 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఉన్న అయ్యప్ప గుడి భక్తుల సన్నిదాన స్థల విరాళం కోసం తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్ రూ.2 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అయ్యప్ప భక్తులు ఆ సన్నిదాన స్థలం కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలియగానే తన వంతుగా రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నా సొంత గ్రామం నుంచి దేవుని పని కోసం నాకు అవకాశం రావడం నిజంగా తన అదృష్టమని అన్నారు. 40 రోజుల పాటు భక్తి నిష్టలతో అయ్యప్ప మాల ధారణలో ఉండే భక్తులకు తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గుండా శ్రీనివాస్, చుంచు శ్రీధర్, కొరబోయిన వెంకటనారాయణ, సురేష్, పరుశరాములు, తెలంగాణ జాగృతి నాయకులు గొడుగు మహేందర్, ఉపేందర్‌రెడ్డి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నూతనకల్ 23 ప్రభాతవార్త**



నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 92-93 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల పరిధిలోని ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆడి పాడి అలనాటి పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకోని విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు కట్ట ఎల్లారెడ్డి, మల్లయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కూర్చోని అనుభవాలను పంచుకోవడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఏ రంగంలోనైన రాణించడం ద్వారా గురువుగా మాకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాస సత్యనారాయణరెడ్డి, ఇస్మాయిల్, శంబారెడ్డి, రవి, సైదులు, శ్రీనివాస్, మల్సూర్, నవిలె శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి

**నూతనకల్ 23 ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన పిట్టల పెద్ద పాపయ్య ఆదివారం మృతి చెందగా వారి మృతదేహంపై పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని స్థానిక ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, గణేష్, శంకర్, రమేష్, సైదులు, రామన్న తదితరులు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులకు సాయం

**అడ్డగూడూరు 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులకు టివియువి వ్యవ స్థాపకులు బాలెంల సైదులు తన సొంతంగా రూ.10 వేలు ఆదివారం ఆదర్శ యువజన సంఘానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు మేకల పవన్, కర్ణాకర్, ప్రశాంత్, రాజు, పవన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ ఇలా.. మరమ్మతులు ఎలా ..

నేరేడుచర్లటౌన్ జూలై 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో జాన్‌పహాడ్‌రోడ్డులో పిచ్చిమొక్కల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. అంతేగాకుండా ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు పోయినా, పని చేయలేకపోయినా మరమ్మతులు ఎలా చేపడతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పిచ్చి మొక్కల మధ్య ఉండటం వలన జంతువులు కానీ, మనుషులు కానీ గమనించక వెళితే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎత్తైన దిమ్మె నిర్మించి దానిపై ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి చుట్టూ రక్షణ వలయం నిర్మించి ప్రమాదాలు జరగకుండా చర్యలుతీసుకోవాలి, కానీ ట్రాన్స్‌ఫార్మర్ కనిపించకుండా పిచ్చిమొక్కలు పెరిగినా సిబ్బంది పట్టించుకోకపోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని



వెంటనే పిచ్చిమొక్కలు తొలగించి ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ వలయం నిర్మించాలని కోరుతున్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బందికి న్యాయం చేయాలి

మేళ్ళచెరువు జూలై 23 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం 18వరోజు మండలస్థాయి గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె శిబిరంలో గిరిజన సంఘాల ముఖ్య నాయకుడు, ఎంపిటిసి భూక్య టీకంనాయక్ పాల్గొని గిరిజన సంఘాల తరపున మద్దతు పలికారు. ఈ సందర్భంగా టీకంనాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసి ఆర్ తక్షణమే జోక్యం చేసుకొని గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు, ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని, అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం మంచి పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న అందరికీ టీకంనాయక్ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సమ్మె శిబిరంలో వట్టెపు సైదులు, అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగ వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు,



భూక్య సైదా, చలమంచి వెంకటేశ్వర్లు, ఉపేందర్, నాగిరెడ్డి, కిరణ్, నాగరాజు, వీరయ్య, కాశయ్య, మోషయ్య, సైదాచారి, నవీన్, సీతమ్మ, జ్యోతి, అప్పమ్మ, కుమారి, భూలక్ష్మి, మరియమ్మ, రాణి, వనితతోపాటు అన్ని గ్రామాల సిబ్బంది, పారిశుద్య కార్మికులు, గిరిజన సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# మెటల్ రోడ్డు ధ్వంసం చేసిన వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

## డిఎంఎఫ్‌టి నిధులు వృధా
## - మళ్లీ ఈరోడ్డు పురోగతి ఎన్నడో ..

చింతలపాలెం జూలై 23 ప్రభాతవార్త

నిజానికి గ్రామాలలో ప్రభుత్వాలు రోడ్లను ఎపుడెప్పుడు వేస్తారా అని ప్రజలు ఎదురు చూస్తూ ఉంటారు. కానీ ఇక్కడ మాత్రం రైతు సంక్షేమం కొరకు పొలాలకు వెళ్లే దారిని కొన్ని లక్షలరూపాయలను మంజూరు చేయించి మెటల్ రోడ్డును వేశారు. వివరాల ప్రకారం ..మండలపరిధిలోని గుడిమల్కాపురం సబ్‌స్టేషన్ నుంచి రేపూరు లింక్ మెటల్ రోడ్డు ఏర్పాటు చేయుటకు డిఎంఎఫ్‌టి నిధుల నుండి సుమారు రూ.20లక్షల వరకు మంజూరు అయినాయి.మంజూరైన డిఎంఎఫ్‌టి నిధులతో రైతులు పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు కలగకుండా రెండు సంవత్సరాల క్రితం మెటల్ రోడ్డు వేశారు. కానీ అదే గ్రామానికి చెందిన దేవిరెడ్డి బస్విరెడ్డి, దేవిరెడ్డి పిచ్చిరెడ్డి అను ఇరువురు రైతులు గ్రామ సంబంధిత అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా జెసిబి సహాయంతో ధ్వంసం చేశారు. పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసరావు అడిగినప్పటికీ వారు స్పందించకపోవడంతో ఆ గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు ఇరువురు రైతులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలా చేయడం వలన ప్రభుత్వ నిధులు వృధా కావడమే కాకుండా అటుగా వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు., వీలైనంత త్వరగా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# వైద్యం వికటించి బాలుడు మృతి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 23 ప్రభాతవార్త

వైద్యం వికటించి ఓ బాలుడు మృతిచెందిన సంఘటన ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో బాబు ప్రైవేట్ క్లినిక్‌లో చోటు చేసుకుంది. బాలుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలం భీల్యానాయక్‌తండాకు చెందిన బానోతు రమేష్, స్వాతిల మూడు సంవత్సరాల చిన్న కుమారుడికి జలుబు, దగ్గు, జ్వరం రావడంతో హాస్పటల్ తీసుకురావడం జరిగింది. సమయానికి హాస్పటల్‌లో ఆర్‌ఎంపి డాక్టర్ లేకపోవడంతో అక్కడ ఉన్న మహిళ కాంపౌండర్ బాబుకు ట్రీట్‌మెంట్ చేసి గ్లూకోజ్ బాటిల్ ఎక్కించి ఇంజక్షన్ ఇచ్చారు. ఆ తర్వాత వెంటనే బాలుడికి చెమటలు పడుతుండటంతో ఆ మహిళ కాంపౌండర్ అనుమానంతో



వేరొక కాంపౌండర్‌కు సమాచారంఇవ్వారు. ఆయన సమాచారం మేరకు కోదాడ సిద్ధార్థ హాస్పటల్‌కు వెళ్లమని సూచన ఇచ్చారు. అదే సమయంలోనే బాలుడు మృతి చెందాడని తల్లిదండ్రులు తెలిపారు. సిబ్బంది చేసిన వైద్యం వికటించడం వల్లనే తమ కుమారుడు మృతి చెందాడని కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు హాస్పటల్ ముందు ధర్నా చేస్తామని బంధువులు డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.

# రైతులంతా పండ్ల తోటలను పెంచాలి

మేళ్ళచెరువు జూలై 23 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఏపివో శైలజ మాట్లాడుతూ రైతులంతా పండ్ల తోటలను శ్రద్ధగా పెంచాలని, గ్రామీణ ఉపాధి హామీ, హార్టికల్చర్ శాఖల నుంచి ప్రభుత్వం వివిధ రాయితీలు, ప్రోత్సహకాలు, ఆర్థిక సహాయాలు రైతులకు అందజేస్తుందని తెలిపారు. రైతులు తమకున్న భూములలో మామిడి, జామ, నిమ్మ, బత్తాయి, సపోట, అరటితోపాటు అన్ని రకాల పండ్ల మొక్కలను భారీ సంఖ్యలో నాటాలని, వీటి మద్యలో అంతర పంటలుగా బీర, సొర, కాకర, చిక్కుడు, పొట్ల, కూరగాయలు, ఆకుకూరల మొక్కలను పెంచాలని కోరారు. మొక్క నాటిన దగ్గర నుంచి 4 సంవత్సరాలపాటు మొక్కకు రూ.60లు చొప్పున ఉచితంగా ఆర్థిక సహాయం, ఇంకా వివిధ రకాల రాయితీలు అందిస్తామని అన్నారు. ఈనెల 31లోపు రైతులు దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.




# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

నేరేడుచర్లటౌన్ జూలై 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావుల సహకారంతో జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన రూ.5లక్షలు సిసి రోడ్డు పనుల నిర్మాణానికి ఆదివారం జడ్‌పిటిసిరాపోలు నర్సయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాగంటి మాధవి సైదులు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొర్రపిడత సైదులు, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీను, వార్డ్‌మెంబర్ అంజి, నాయకులు తురక సైదులు, వరాల సైదులు, రాపోలు మహేష్, తురక వెంకటేశ్వర్లు, మాతంగి లచ్చయ్య, శేఖర్, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులుగా ఓరుగంటి నర్సింహారావు

మేళ్ళచెరువు జూలై 23 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి నర్సింహారావుకు టియుడబ్ల్యుజెహెచ్ 143 జిల్లా ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులుగా నియామకం చేస్తూ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ తోటి విలేకరులందరికీ అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. స్థానిక విలేకరులంతా హర్షం వ్యక్తం చేస్తూ నర్సింహారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పడిశాల రఘుతోపాటు అనేకమంది జర్నలిస్ట్‌లు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాగారం 23 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరె అల్లయ్యపై జూలై 14న కొందరు వ్యక్తులు దాడికి పాల్పడడంతో ఆయన తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూలై 14న గ్రామానికి చెందిన బోయినపల్లి నవీన్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ ట్రాక్టర్ నడుపుతూ కొమిరె అల్లయ్య ఇంటి ముందు ఉన్న నల్లా పైపును ట్రాక్టర్‌తో తొక్కించి విరగొట్టగా ఈ విషయాన్ని అదే రోజు సాయంత్రం సమయంలో అల్లయ్య తన కుటుంబ సభ్యులు కలిసి నవీన్‌ను నల్లా విరగొట్టిన విషయం అడగగా బోయినపల్లి నవీన్ అతడి అన్న బోయినపల్లి నాగరాజు, గ్రామానికి చెందిన వేల్పుల వెంకన్న, యామండ్ల అక్షయ్‌లు కలిసి కొమిరె అల్లయ్యపై దాడి చేసి కొట్టారు. ఈ ఘటనలో అల్లయ్య మెడ, వెన్నుపూసకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. అల్లయ్యపై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఇప్పటికే కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

# ముమ్మరంగా వ్యవసాయ పనులు

తిరుమలగిరి 23 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. దీనిలో భాగంగా ఆదివారం నాడు మహిళలు నాట్లు వేస్తున్నారు. అనంతారం గ్రామంలో బిక్కేరు వాగు ప్రవహిస్తుండడంతో సమృద్ధిగా నీళ్లు ఉండడం వలన గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభం నండే మొదటగా వరి నాట్లు వేస్తున్నారు. ఇప్పుడు మిగిలిన పొలాల్లో నాట్లు వేస్తూ రైతుతు పనులలో నిమగ్నమయ్యారు.

# చర్లగూడ ప్రాజెక్టు భూసేకరణలో మా భూములు తొలగించాలని

## ఖుదాభక్షుపల్లి రైతుల ఆందోళన



మర్రిగూడ, జూలై 23 ప్రభాతవార్త

చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఖుదాభక్షుపల్లిలోని 253 నుండి 256 వరకు గల సర్వే నెంబర్లోని 35 మంది ఎ. 57.36 కుంటల భూమిని భూసేకరణ నుండి తొలగించాలని గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేపట్టారు. 2015లో సీఎం కెసిఆర్ ఫైలాన్ నిర్మాణం చేపట్టిన నుండి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు ఇప్పటికిప్పుడు భూసేకరణలో భాగంగా ఎకరానికి రూ. 3.50 లక్షలు చెల్లించింది అనడం సబబు కాదని రైతులు వాపోయారు. గతంలో జీవో 123 ప్రకారంగా ఎకరానికి రూ. 4.15 లక్షలు చెల్లించగా రెండవ విడత జీవో 120 ఎకరానికి రూ. 5.15 లక్షలు రైతులకు ఇచ్చి ఆర్అండ్ఆర్ ప్యాకేజితో సహ ముంపు గ్రామాలైన చర్లగూడ, వెంకేపల్లి, నర్సిరెడ్డిగూడ, వెంకేపల్లి తండా గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించారని తెలిపారు. తక్షణం 2023లో మూడవ విడత చట్టంగా జీవో తీసుకువస్తూ ఖుదాభక్షుపల్లి గ్రామ రైతులకు ఎకరాకు రూ. 3.50 లక్షలు వంతున మాత్రమే అందజేయడం సమంజసం కాదని వారన్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావుకు సమస్యను విన్నవించినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ కట్ట నిర్మాణానికి 100-120 మీటర్ల వరకు మాత్రమే అనుమతులు ఉండేవని, ప్రస్తుతం రాజకీయ నాయకుల స్వలాభం కోసం 375 మీటర్ల వరకు కట్ట నిర్మాణాన్ని పొడిగించి కాంట్రాక్టర్ల స్వలాభాపేక్షకు గ్రామ రైతులను బలి చేస్తున్నారని వారు ఆందోళన చేస్తున్నారు. ఏది ఏమైనా తక్షణం పేద రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పునరాలోచించాలని రైతులు కోరారు. అయితే ఇరిగేషన్ శాఖ భూసేకరణలో భాగంగా 254 సర్వే నెంబర్లో 300 గజముల వరకు ఇండ్లు నిర్మించుకోవడానికి 2021లో మర్రిగూడ తహసీల్దార్ అనుమతులు ఇవ్వడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బలరాం, తాళ్లపల్లి మారయ్య, లక్ష్మయ్య, సత్తెమ్మ, అనసూయ, శబరి, మల్లిఖార్జున్, ఎల్లయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.




## గడ్డం పెద్ద నారాయణరెడ్డి మృతి బాధాకరం

### .....ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చింతపల్లి,23జూలై,ప్రభావార్త:

చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన గడ్డం పెద్ద నారాయణరెడ్డి మృతి బాధాకరంఅని దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పెద్ద నారాయణరెడ్డి ఆదివారం దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపారు.పెద్ద నారాయణరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట సర్పంచ్ విజమూరి రవి, తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన

## మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి : సిఐటియు



తిప్పర్తి, జూలై 23, ప్రభాతవార్త :

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం జీవో నెం. 60 ప్రకారం రూ. 19500 నిర్ణయించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ నాయకురాలు మంత్రాల మంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామపంచాయతి కార్మికుల 18వ రోజు సమ్మె సంద ర్భంగా తిప్పర్తి మండలం ఎంపిడిఓ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మి కులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా గణేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించి 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బెసిక్స్ వేతనంగా చెల్లించాలి అని అన్నారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రమాద భీమా పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని ప్రమాదం జరిగి మరణించిన కార్మికునికి కుటుంబానికి రూ. 10లక్షల నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు. వెంటనే గ్రామ పంచా యతీ కార్మికుల యూనియన్‌తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లా యీస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, పీరయ్య, పరమేష్, వెంకన్న, చిట్టిమల్ల భిక్షం, నర్సింహా, అంజమ్మ, వెంకటమ్మ, నాగరాజు, యేసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రజక కుటుంబానికి బిసి బంధు అందజేయాలి

### ..... పగిళ్ల భిక్షం

చండూరు/గట్టుప్పల్,23జూలై,ప్రభాతవార్త:



ప్రతి రజక కుటుంబానికి బిసి బంధు అందజేయాలని రజక వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు పగిళ్ల భిక్షం అన్నారు. స్థానిక గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రజకులకు బిసి బంధు ఒక లక్ష రూపాయలు, వృత్తి చేసుకునేవారికి దోభీఘాట్లు, అదేవిదంగా ఆధునికమైన వాషింగ్ మిషన్లు ఇవ్వాలని,పార్టీలకు అతీతంగా ప్రతి రజక కుటంబాన్ని అందజేయాలని అన్నారు. ఉచిత విద్యుత్ బిల్లులు కట్టలేదని రజక కుటుంబాలను విద్యుత్ అధికారులు వేధిస్తున్నారని,వెంటనే ఆ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల శంకర్, పగిళ్ల యాదయ్య, పగిళ్ల జంగయ్య, రమేష్, కిరణ్, వట్టికోటి మహేష్, ఆది,సాయికుమార్, వంశి, శివ,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది

### సీపీఎం, ప్రజా సంఘాల డిమాండ్



**తిప్పర్తి, జులై 23, ప్రభాతవార్త :** మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న నగ్న ఊరే గింపులు అత్యాచారాలు, హత్యలు మత ఘర్షణని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి అక్కడ శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేస్తుంది. అందులో భాగంగా సీపీఎం ఐద్వా సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్యం భిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్‌లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గతంలో అనేక సందర్భాల్లో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ పాలన ఉండాలని అలా ఉంటే రాష్ట్రాలు దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందని మోదీ అనే సభలో ఉపన్యాసాలు ఇచ్చాడు. ఆదివారం మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నటువంటి పరిస్థితుల్లో మణిపూర్ రాష్ట్రం అగ్నిగుండంలా దహనం అయిపోతుంది ఎక్కడా కూడా కేంద్ర మంత్రులు గానీ కేంద్ర ప్రభుత్వం కూడా ఎక్కడ స్పందించే పరిస్థితి లేదు. తక్షణమే శిక్షించాలని సీపీఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులరాలు మంత్రాల మంగమ్మ, భార్గవి, సీఐటీయూ నాయకులు కంచర్లజానయ్య, పాలడుగు చంద్రయ్య, చిట్టిమళ్ల భిక్షం, వెంకటమ్మ, ప్రమీల, వజ్రమ్మ, మండల నాయకులు దొంగరి నవీన్, పరమేష్, వెంకన్న, పరుశరాములు, వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి సస్పెండ్

నాంపల్లి, జూలై 23 ప్రభాతవార్త

నాంపల్లి గ్రామపంచాయితీ పరిధిలో వ్యవసాయ సంబంధిత భూమిలో ఎలాంటి ప్రభుత్వ నాలా అనుమతి లేని ప్లాట్‌లో దుకాణాల నిర్మాణానికి అనుమతి ఇచ్చిన సందర్భంగా గ్రామపంచాయితీ కార్యదర్శి మహ్మద్ సత్తార్‌ను జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడివో శేషుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గ్రామపంచాయితీ కార్యదర్శులు ప్రభుత్వ అనుమతులు లేని వాటిల్లో అనుమతులు, ఎలాంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల నిర్వహణ పట్ల అలసత్వం వహించరాదని తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.

## గ్రామ భారతి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత

మర్రిగూడ, జూలై 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గ్రామభారతి అనాధ విద్యార్థుల ఆవాసంలో కొండూరు గ్రామానికి చెందిన బండి శేఖర్‌గౌడ్ ఆదివారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. రూ. 10 వేలు విలువ గల ఇతర సామాగ్రితో పాటు బ్యాగులను విద్యార్థులకు అందజేసి దాతృత్వాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆవాసం అధ్యక్షుడు పాల్వాయి జగత్‌రెడ్డి, సభ్యులు కొడిచర్ల గిరి, జంగయ్య, ముద్దం రవీందర్‌గౌడ్, వెంకటయ్య, అనగంటి రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం

వేములపల్లి, జూలై 23 ప్రభాతవార్త

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లపుదాసు సోమయ్య అల్లుడు కొండేటి గోపయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొల్కపట్నం గ్రామసర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రెమిడాల శ్రీను, జెర్రిపోతు యాదగిరి, రెమిడాల ప్రవీణ్, ఈట దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీకి భారీ షాక్

## ...బిఆర్ఎస్ పార్టీలోకి బిజెపి, కాంగ్రెస్ పార్టీనుండి భారీగా చేరిక



*దేవరకొండ,23జులై,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమపథకాలు,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీతీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని జంగాల కాలనీలో బిజెపి6వ వార్డు కౌన్సిలర్ చెన్నయ్యతోపాటు 150మంది బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు.వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో 100రూపాయలు చెల్లించి క్రియా శీలక సభ్యత్వం పొంది,మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ. 2లక్షలు అందజేస్తున్నామని తెలిపారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలో బిఆర్ఎస్పార్టీ అగ్ర స్థానంలో ఉందన్నారు. రాను న్న రోజుల్లో బిఆర్ఎస్‌లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, మహ్మద్ రైస్, పొన్నబోయిన సైదులు,ముడవత్ జయప్రకాష్ నారా యణ, మాజి ఎంపిపి రమావత్ వెంకట్రామ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు వేముల రాజు,నల్లగసు సత్యనారాయణ, బొడ్డుపల్లి కృష్ణ,గుద్దేటి సత్యం, కేతవత్ రవీందర్, పొట్ట మధు, జమిర్, తదితరులు పాల్గొన్నారు.

# అంతంపేట గ్రామపంచాయితీలో అడుగడుగునా గుంతలమయం

## అవస్థలు పడుతున్న పడుతున్న ప్రజలు, వాహనదారులు

*మర్రిగూడ, జూలై 23 ప్రభాతవార్త*

మండల పునరి వ్యభజనలో భాగంగా మర్రిగూడ మండలం నుండి విడిపోయిన నూతన మండలమైన గట్టుప్పల్‌లో చేరిన అంతంపేట గ్రామపంచాయితీలోని రోడ్లు అడుగడుగునా గుంతల మయంగా మారాయి. మేజర్ గ్రామ పంచాయితీగా అభివృద్ధి చేయాల్సి న ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్దిని పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. అంతంపేట గ్రామం నుండి బయటకు వెళ్లాలంటే వాహనచోదకులు, ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి రోడ్ల మరమ్మత్తుల కోసం పలుమార్లు విన్నవించామని గ్రామస్తులు పేర్కొం టున్నారు. గ్రావ పంచాయితీ కార్యా లయం ముందు, గ్రామ సర్పంచ్ ఇంటి ముందు గుంతలు ఏర్పడి వాహనాల రాక పోకలకు ఇబ్బందులు కలుగు తున్నాయని పలు వురు తెలువు తున్నారు.



రంగం తండా, రాగ్యా తండా, హాజినా తండా, దేవ్లాతండా, సోమరాజుగూడ ఆవాస గ్రామాలతో కలిపి అంతంపేట మేజర్ గ్రామపంచాయితీగా ఏర్పడినా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక జనాభా కలిగిన గ్రామపంచాయితీ రోడ్ల మరమ మ్మత్తులు చేపట్టి ఇబ్బందులు తీర్చాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# సొంత గూటికి చేరిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## - టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి సమక్షంలో చేరిక

*మునుగోడు జూలై 23 ప్రభాతవార్త*



బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుంచి మండలపరిధిలోని కోతులారం గ్రామానికి చెందిన నాయకులు కాంగ్రెస్పార్టీ గూటికి చేరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహగౌడ్ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెల్లమల కృష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్య తిరేక విధానాలు ప్రజలు పసిగడుతునా న్నరన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నా రన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వీరమల్లరాజుగౌడ్, గుజ్జ ప్రదీప్, కందుల లింగస్వామిగౌడ్, కందుల శివశంకర్, వట్టికోటి ప్రశాంత్, బుంగమట్ల ప్రవీణ్, వీరమల్ల చందు, గుజ్జ దిలీప్‌కుమార్, బైరోజు వెంకటసాయిచారి, నల్లవెల్లిసందీప్‌లు చేరారు. వీరి వెంట ఉపసర్పంచ్ కందుల నరసింహగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ఏపూరి యాదయ్య, కందుల వెంకటేష్, గుజ్జ హరికృష్ణ, జింకల మారయ్య, కందుల సూర్య ప్రకాశ్‌గౌడ్ తదితరులున్నారు.

# శిథిలావస్థలో యాదాద్రి శ్రీపాతగుట్ట లక్ష్మీనరసింహాస్వామి వారి కమాన్

## -ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలో స్థానికులు, భక్తులు

## -తగు చర్యలు తీసుకోవాలని దేవస్థానం అదికారులకు మున్సిపల్ చైర్మన్ వినతి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట నుండి శ్రీపాత లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంకు వెళ్ళే దారిలో మొదటి కమాన్ శిథిలావస్థలో ఉంది. దీంతో ఎప్పుడు ఏమవుతుందోనని స్థానికులు, చుట్టుపక్కల దుకాణదారులు, భక్తులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పురాతన కమాన్ కావడంతో వర్షలు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితుల్లో భయం గుప్పిట్లో చుట్టుపక్కల వాళ్ళు ఉన్నారు. పాత గుట్టకు వెళ్ళే భక్తులు, ఆటోలు కార్లు టాంగా బండ్లు నిత్యం ఎప్పుపు రద్దీగా ఉండే ఈ ప్రాంతం ఈ కమాన్ మార్గం ద్వారానే పాత గుట్టకు ఇతర ఊర్లకు ప్రయాణం చేయాల్సి న దారి. అలాంటి దారిలో ఇప్పుడో .. ఎప్పుడో అన్నట్లుగా కమాన్ పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ కమాన్‌ను శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి భక్తులైన దాతలు, శ్రీపొట్ట లక్ష్మయ్య యాదవ్, గండెమ్మ నివాస స్థలం హైద్రాబాద్ 1.1.1975లో నిర్మించారు. నేటికి సుమారు 48 సంవత్సరాలు అవుతుంది. ఇట్టి కమాన్‌ను నిర్మించాలని, స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

**-తగు చర్యలు తీసుకోవాలని దేవస్థానం అదికారులకు మున్సిపల్ చైర్మన్ వినతి**

సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందించిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా మహేందర్‌గౌడ్ ప్రమాద స్థితిలో ఉన్న కమాన్‌ను పరిశీలించి సంబంధిత దేవస్థానం అధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.

# మూసీ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

## మూడు గేట్లు ద్వారా నీటి విడుదల

*కేతేపల్లి, జులై 23, ప్రభాతవార్త:*



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జున సాగర్ తర్వాత అతిపెద్ద ప్రాజెక్ట అయిన మూసి ప్రాజెక్ట వరద నీరు వచ్చి చేరుతున్నది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మూసీ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్ట యొక్క 3 క్రస్ట్ గేట్లను రెం డు తీర్ల చొప్పున లేపారు. దాంతో గేట్ల ద్వారా 3711 క్యూసెక్కులు కుడి ఎడమ కాల్వల ద్వారా 327 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టుకు 4720 క్యూసెక్కులు వరద నీరు చేరుతుంది. 1963లో 4.46 టిఎంసిల నిల్వ డిజైన్ చేసి నిర్మించారు. మూసీ ప్రాజెక్ట రిజర్వాయర్ పుర్తిగా వర్షాదారం పైన ఆదారపడి నిండుతుంది. దీంతో ప్రాజెక్ట నిర్మాణ సమయంలో కేవలం ఒకే పంటకు వారబందీ పద్దతిలో ఆరుతడి పంటలకు మాత్రమే నీటిని విడుదల చేసేలా డిజైన్ చేసి నిర్మించారు. మూసీ ప్రాజెక్టును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని భారీగా వరద నీరు వచ్చినప్పుడు గేట్లు మరిన్ని గేట్లు తెరిచే అవకాశం ఉందన్నారు. పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మూసీ డ్యాం అసిస్టెంట్ ఇంజనీర్ డి. ఉదయ్ కుమార్ తెలిపారు.

# డిండి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ అపూర్వరావు

*డిండి, జూలై 23 ప్రభాతవార్త*

డిండి పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు ఆకస్మికంగా సందరి ్శంచారు.ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీలు చేసి పోలీస్‌సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు పోలీస్‌స్టేషన్‌ను సందరి ్శంచిన సమయంలో ఆమె వెంట అడిషనల్ ఎస్పి ప్రసాద్‌రావు, డిఎస్పి గిరిబాబు, సిఐ సురేష్, ఎస్ఐ దేరంగుల సైదులు, పోలీస్‌సిబ్బంది ఉన్నారు

# టమాటా ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటాం

## -మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి

*భువనగిరి, ప్రభాతవార్త :*

టమాట ధరలు ఆకాశాన్నింటిన వినియోగదారులకు అందుబాటులో లేకుండా ఉన్న నేపథ్యంలో ఇదే సమయంగా భావించిన రైతు బజార్ వ్యాపారులు నిలువు దోపిడికి పాల్పడుతున్నారు. ధరల పట్టికపై ఉన్న రేట్లకన్నా అధికంగా అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వినియోగదారులతో వ్యాపారులు గొడవలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రడెడ్డికి తెలపడంతో ఆయన మార్కెట్ సిబ్బందితో కలిసి రైతు బజార్ ధరల పట్టికను తనిఖీ చేసి వ్యాపారులతో మాట్లాడారు. ధరల పట్టికపై ఉన్న ధరల కంటే ఎక్కువగా అమ్మినట్లుగా వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించిన దుకాణాన్ని రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టమాటా ఇప్పటికే దొరకక వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన రేట్లకు అనుగుణంగా అమ్మకాలు జరపక ఎక్కువ ధరలకు అమ్మి వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

